

కలెక్టర్‌ను కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న నూతన ఆర్‌ఐవో యోహాన్

మద్యం షాపులకు 54 దరఖాస్తులు

ఏలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కల్లుగీత కార్మికుల ఉపకులాలకు రిజర్వ్ చేసిన 14 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం గత మూడు రోజుల నుంచి 17 దరఖాస్తులు రాగా, ఆ సంఖ్య గురువారం నాటికి 54కు చేరింది. చింతలపూడి పరిధిలో 13, నూజివీడు-14, జంగారెడ్డిగూడెం-9, కొయ్యలగూడెం-8, కైకలూరు-5, ఏలూరు-4, భీమడోలు-1 దరఖాస్తులు అందినట్టు ఏలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఆవులయ్య తెలిపారు. 8వ తేదీ సాయంత్రం 5 గంటలకు దరఖాస్తుల స్వీకరణ ముగియనుంది.

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతం

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షల్లో భాగంగా గురువారం ఉదయం సెషన్‌కు 1014 మంది విద్యార్థులకు 810 మంది, మధ్యాహ్నం సెషన్‌కు 731 మందికి 660 మంది హాజరయ్యారని ఆర్‌ఐవో కె.యోహాన్ తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు.

వెబ్‌సైట్‌లో హాల్‌టిక్కెట్లు

ఈనెల పదో తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ జనరల్ విభాగం ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరయ్యే ద్వితీయ సంవత్సరం సైన్సు విద్యార్థులు హాల్‌టిక్కెట్లను ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో ప్రథమ సంవత్సరం హాల్‌టిక్కెట్ నెంబరు లేదా ఆధార్ నెంబరు, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆర్‌ఐవో తెలిపారు. కళాశాల నుంచి కూడా హాల్‌టిక్కెట్లను పొందవచ్చు న్నారు.

ఇంటర్ పరీక్షార్థులకు పౌరసేవల ద్వారా హాల్‌టిక్కెట్లను జారీ చేయనున్నారు. ప్రస్తుతం విద్యార్థుల, తల్లిదండ్రుల ఫోన్‌నెంబర్ల సేకరణ జరుగుతోందని ఇంటర్ బోర్డు జిల్లా అధికార వర్గాలు వెల్లడించాయి. అడ్మిషన్ సమయంలోనే విద్యార్థి, తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరిస్తారని, వీటినే పంపాలని అన్ని కళాశాలల యాజమాన్యాలను ఆదేశించినట్టు వివరించాయి. మార్చి ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న థియరీ పరీక్షలకు హాల్‌టిక్కెట్లను వాట్సాప్ నెంబరు లేదా ఎస్ఎంఎస్ ద్వారా జారీ చేయడానికి కసరత్తు చేస్తున్నట్టు తెలిపాయి.

నిమ్మలకు 22.. సారథికి 23



ర్యాంకుల్లో ఇద్దరిదీ అట్టడగు స్థానమే

- ఫైళ్ల పరిష్కారంలో అమాత్యుల వెనుకంజ
- బిత్తరపోయిన అనుచరగణం
- శాఖాపరమైన ఇబ్బందులే కారణమంటున్న సీనియర్లు
- ఈసారి వంతు ఎమ్మెల్యేలదే

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):

వ్యక్తిగత పనితీరు తరచూ బేరీజు వేస్తానని, ఎప్పటికప్పుడు పనితీరు మెరుగు పరుచుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచిస్తూ వస్తున్నారు. ప్రజలు కోరుకున్న విధంగా అందరం బాధ్యతగా మెలగాలని సమయం చిక్కినప్పుడల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు సంకేతాలు ఇస్తూ వస్తున్నారు. తాజాగా గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌లో ఏ తరహా సామర్థ్యం ప్రదర్శించారో పేర్కొంటూనే సీఎం ర్యాంకింగ్‌లు ఇచ్చారు. మంత్రివర్గ సహచరులతోపాటు తనకు, డిప్యూటీ సీఎంతోపాటు ఎవరెవరికి ఏయే ర్యాంకులు వచ్చాయో ప్రకటించారు. జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు 22 ర్యాంకు దక్కగా, అదే సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథికి 23వ ర్యాంకు వచ్చింది. దిగువ నుంచి ర్యాం కులతోనే మంత్రులిద్దరూ సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

- వాస్తవానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాఖాపరంగా ఇప్పటికే సమర్థత ప్రదర్శిస్తూనే వచ్చారు. వివిధ ప్రాజెక్టుల సందర్శన, అక్కడి స్థితిగతులను బేరీజు వేస్తూ శాఖాపరంగా అప్రమత్తంగా ఉ న్నారు. సాధారణంగా మంత్రి నిమ్మల కూటమి ప్రభుత్వంలో చురుకైన మంత్రిగా సీఎం వద్ద మంచి మార్కులు పొందారు. కీలకాంశాల్లో పూర్తి అవగాహనతో మెలగడం, తొందరపాటు లేకుండా నిర్ణయాలు తీసుకోవడంలో జాగ్ర త్తలు పాటించడంలో నిమ్మలదే పైచేయి. జల వనరుల శాఖలో ప్రతీ విషయం ఆచితూచి నిర్ణయించాల్సిందే. ప్రాజె క్టులు, ఎత్తిపోతలు ఇతరత్రా పనులపై నిర్ణయాలు తీసుకునే టప్పుడు ప్రభుత్వ పెద్దల దృష్టిలో పెట్టి తదుపరి చర్యలకు దిగాల్సి ఉంది. దీనికి తోడు శాఖాపరంగా పదోన్నతులు విషయంలోను ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే. ఈ కారణంగా ఫైళ్లు పరిష్కరించాలంటే ఒకింత జాప్యం తప్పదు. ఈ కారణంగానే మంత్రివర్గంలో ప్రాధాన్యత కలిగి ఉన్న ర్యాంకింగ్ విషయంలో వెనుకబడాల్సి వచ్చిందని విశ్లేషిస్తున్నారు. కానీ అత్యధికులు నిమ్మలకు దక్కిన ర్యాంకు పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.
- మరో మంత్రి కొలుసు పార్థసారథికి 23వ ర్యాంకు దక్కింది. జలవనరుల శాఖాపరంగా ఉన్న వ్యవహారాలే సారథికి వర్తిస్తున్నాయని టీడీపీ వర్గాలే వ్యాఖ్యలు చేస్తున్నాయి. నిమ్మలకంటే దిగువగా ర్యాంకు రావడం ఒక ఎత్తు అయితే సమాచార, హౌసింగ్ శాఖల్లోను ఫైళ్ల కదలిక కాస్త మందకొడిగానే ఉంటుంది. ప్రత్యేకించి హౌసింగ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదేళ్ల పాటు సాగిన స్తబ్దతను తొలగించడం ఆషామాషీ వ్యవహారం కాదు. టిడ్కో ఇళ్లు పూర్తి కాక, వీటికి సంబంధించిన అనేక ఫైళ్లు మూలన పడి ఉండడానికి మంత్రి అశక్తత ఒకటే కాక విధానపరమైన నిర్ణయాల్లో జాప్యం ఒక భాగమైనట్టు భావిస్తున్నారు. చాలా కాలం నుంచి హౌసింగ్‌లో బకాయిలు కోట్ల కొద్దీ పేరుకుపోయాయి. ఈ ఫైళ్లను క్లియర్ చేయాలంటే ఆర్థికపరమైన చిక్కులు అధిగమించాలి. కానీ ఈ ఆర్నెళ్లలో ఒక్కొక్కటిగా సర్దుబాటు చేస్తూ వచ్చిన కూటమి ప్రభుత్వం ముందుముందు వేగంగా అడుగులు వేయాలని భావిస్తోంది. ఈలోపే హౌసింగ్‌లో పేరుకుపోయిన నిర్లక్ష్యం, ఆర్థిక అవసరాలను సమాంతరంగా సమీక్షించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. కేంద్రం నుంచి తన వాటా రావాల్సిన నిధులు, ఇతరత్రా అంశాలను హౌసింగ్ మంత్రిగా సారథే కీలకంగా వ్యవహరించారు. ఇదంతా కేంద్రంతో ముడిపడి ఉన్నందున అప్పటికప్పుడు నిర్ణయా లకు ఆస్కారం లేదని భావిస్తున్నారు. వాస్తవా నికి శాఖాపరంగా అంతర్గత వ్యవహారం ఏదైనా ఫైళ్ల క్లియరెన్స్‌లో మిగతా మంత్రుల కంటే మన మంత్రులు వెనుకంజలో ఉండడం, ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఈ విషయాన్ని బయటపెట్టడం పార్టీ వెలుపల, బయట సంచలనంగా మారింది. తమ నేతలు దక్కిన ర్యాంకులను చూసి మంత్రులు అస్మదీయులు విస్తుపోయారు.

ఈసారి ఎమ్మెల్యేల వంతు?

ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ఎలాంటి ర్యాంకులు వర్తించాయో బహిర్గతం అయిన తర్వాత పార్టీలో పెద్ద ఎత్తున చర్చ సాగింది. ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా మిగతా మంత్రులు ర్యాంకులన్నీ పారదర్శకంగానే ప్రకటించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు కావొస్తున్న తరుణంలో ఇకపై ఎమ్మెల్యేల పనితీరు పరిగణనలోకి తీసుకుంటారని భావిస్తున్నారు. ఇప్పుడెలాగు నియోజవర్గాల వారీగా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏయే నియోజకవర్గం ఎమ్మెల్యేలు ప్రజల పక్షాన నిలిచి సమర్థవంతంగా పనిచేస్తుందీ లేనిదీ త్వరలోనే తేలిపోనుందని పార్టీ సీనియర్లు భావిస్తున్నారు.

ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో.. నవజాత శిశువుకు ఆధార్ నమోదు

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో జన్మించిన శిశువులకు జనన ధ్రువపత్రంతో పాటు ఆధార్ కార్డు ఇస్తున్నట్టు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్ రాజు తెలిపారు. గురువారం ప్రభుత్వాసుపత్రిలోని ఎంసీహెచ్ బ్లాక్‌లో నవ శిశువుకు ఆధార్ కార్డు సీడింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆధార్‌కార్డు కో ఆర్డినేటర్ హరి ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్లు విజయలక్ష్మి, రంగలక్ష్మి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏం జరిగింది!

- ఆర్‌ఐవోగా చంద్రశేఖరబాబు స్థానంలో యోహాన్ ఆకస్మిక నియామకం
- ఇంటర్ పరీక్షలు జరుగుతున్న వేళ ఈ పెనుమార్పుపై భిన్నప్రచారాలు

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నవేళ జిల్లాలో ఆర్‌ఐవోను అకస్మాత్తుగా మార్చడం అధ్యాపకవర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇంటర్మీయట్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్‌ఐవో) చంద్రశేఖరబాబును ఆ బాధ్యతల నుంచి తప్పించి కొత్త ఆర్‌ఐవోగా అగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.యోహాన్‌ను నియమిస్తూ ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృతికాశుక్లా ఉత్తర్వులు జారీ చేయడం సంచలనానికి దారి తీసింది. ఆర్‌ఐవో (ఎఫ్ఏసీ)గా నియమితులైన యోహన్ బుధవారమే బాధ్యతలు చేపట్టగా, చంద్రశేఖరబాబు పెంటపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధుల్లో చేరారు. కలెక్టర్ వెట్రిసెల్విని ఆర్‌ఐవో యోహాన్ గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకుని తన నియామక సమాచారాన్ని అందజేశారు. కాగా ఇప్పటివరకు ఆర్‌ఐవోగా పనిచేసిన చంద్రశేఖరబాబును ఆ బాధ్యతల నుంచి తప్పించడానికి కారణాలపై పలు విస్తుపోయే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. మెట్టలోని ఓ మండలంలో కొత్తగా ప్రారంభించిన రెండు ప్రైవేటు జూనియర్ కళాశాలలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయన్న ఫిర్యాదుపై విచారణ జరిగి రుజువు కావడంతో యాజమాన్యాలపై జరిమానా విధించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆర్‌ఐవోపై కొన్ని విద్యార్థి సంఘాలతో ఇంటర్‌బోర్డుకు నిరాధార ఆరోపణలతో ఫిర్యాదులు చేయించడం, సంబంధిత కళాశాలల యాజమాన్యాలు అభియోగాలు మోపుతూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు ఇచ్చినట్టు అధ్యాపక వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ఫిర్యాదులపై గత డిసెంబరులో ఇంటర్‌బోర్డు ఆర్జేడీ జిల్లాలో విచారణ చేసి, నివేదికను ఉన్నతాధికారులకు అందజేసిన నేపథ్యంలోనే ఆకస్మికంగా ఆర్‌ఐవో చంద్రశేఖరబాబును ఆ బాధ్యతల నుంచి తప్పించి ప్రిన్సిపాల్‌గా బదిలీ చేసినట్టు సమాచారం. ఆర్‌ఐవోను తప్పించడానికి కారణాలు ఇవేనా, వేరే ఏమైనా ఉన్నాయా? అనే సందేహాలు లేకపోలేదు. దీనిపై అధికార వర్గాలు పెదవి కదపడం లేదు. జిల్లాలో ఆర్‌ఐవో బాధ్యతలు చేపట్టి మూడేళ్లకు పైగా కావడంతో తనను ఆ విధుల నుంచి తప్పించాలని గతే డాది నుంచే చంద్రశేఖరబాబు ఉన్నతాధికారుల వద్ద అభ్యర్థన పెట్టుకున్నట్టు అధ్యాపక వర్గాల్లో మరో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు జరుగుతుండగా, థియరీ పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కీలక సమయంలో పరీక్షలను, ఏర్పాట్లను, స్పాట్ వాల్యుయేషన్ తదితర పనులను పర్యవేక్షించాల్సిన ఆర్‌ఐవోను ఆకస్మికంగా తప్పించడం సహజంగానే చర్చనీయాంశమైంది.



స్కానింగ్ సెంటర్లపై పర్యవేక్షణ ఏదీ?

ప్రాణాలు తీస్తున్న నిర్వాహకులు 7

మైనింగ్ వివాదం



ప్రభుత్వ అనుమతులు లేకుండానే తవ్వకాలు

లీజు ఒకరిది.. తవ్వుకొనేది మరొకరు

రేపటి నుంచి ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు



6

10న కల్యాణం.. 12న చందనోత్సవం

పరిశ్రమలకు.. పునరుత్తేజం



ఏలూరులోని జిల్లా పరిశ్రమల కేంద్ర కార్యాలయం

- విద్యుత్ కనెక్షన్‌ల డేటా ఆధారంగా ర్యాంప్ సర్వే
- ప్రభుత్వ సహకారం అందించేందుకు నడుం బిగింపు
- మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల లెక్కలపై కుస్తీ

ఏలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని గాడిన పెట్టేందుకు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్మార్మెన్స్ (ర్యాంప్) సర్వే నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల సంఖ్య, ఆయా రంగాల్లో ఉపాధి పొందుతున్న కార్మికులు, ఉద్యోగులు ఎంత మంది పని చేస్తున్నారు? తదితర వివరాలు అధికారుల వద్ద అందుబాటులో లేవు. పరిశ్రమల శాఖ నుంచి వివిధ రాయితీలు, సబ్సిడీలు తీసుకుని వాటిని నడుపుతున్నారా? లేదా యూనిట్లు మూసేశారా? అన్న అంశాలు మరుగునపడి పోయాయి. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అధ్యయనానికి సచివాలయాల వారీగా ర్యాంప్ సర్వేను తాజాగా ప్రభుత్వం నిర్వహిస్తోంది. వాస్తవానికి ఫిబ్రవరి 1వ తేదీ నాటికి ఈ సర్వే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినా ఇంకా ఈ సర్వే కొనసాగుతోంది.

సర్వేలో ఏమి చేస్తారంటే..

కలెక్టర్ వెట్రిసెల్వి ఆధ్వర్యంలో జిల్లా సచివాలయ ఉద్యోగుల అధికారి, జడ్పీ సీఈవో సుబ్బారావు, పరిశ్రమలశాఖ కేంద్రం జీఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు పర్యవేక్షణలో గ్రామ గ్రామాన సర్వే సాగుతోంది. మండలాల్లో మండల పరిషత్ అధికారులు, కార్పొరేషన్, మునిసిపాలిటీల్లో కమిషనర్లు వారి పరిధిలో సర్వేను పర్యవేక్షిస్తున్నారు. గ్రామ, పట్టణాల్లో సచివాలయాల సిబ్బంది ఈ సర్వేలో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో వివిధ తరగతుల పరిశ్రమలకు సంబంధించి 74,172 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటి ఆధారంగా మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమలు ఎన్ని నిర్వహిస్తున్నారో లెక్క తేల్చేందుకు ఉపక్రమించారు. దీని ఆధారంగా సమగ్ర డేటాను సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే నడుస్తున్న వివిధ పరిశ్రమల యూనిట్లను ఉద్యమ్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని ఆ శాఖ అధికారులు ఉత్తర్వులిచ్చినా ఆ దిశగా అడుగులు వేయడం లేదు. దీన్ని గాడిన పెట్టేందుకు ర్యాంప్ సర్వే ప్రక్రియలో అవగాహన పరచడంతో పాటు వారి సామర్థ్యం పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలను దిశ నిర్దేశం చేయడానికి వివరాలను సేకరిస్తున్నారు. ఉత్పత్తుల మార్కెటింగ్, కూలీలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులు అవసరత, నూతన టెక్నాలజీ అందించడానికి జిల్లా స్థాయిలో సర్వే అనంతరం కసరత్తు చేసి పరిశ్రమలు మరింత ఉత్తేజంగా పనిచేయడానికి 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ఓ ప్రణాళిక రూపొందించనున్నారు. కాగా గతేడాది అక్టోబరు 26న రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం ప్రకటించింది. ర్యాంప్ సర్వే అనంతరం రాష్ట్ర పరిశ్రమల విధానం నుంచి వచ్చే సౌకర్యాలు, రాయితీలను వీటికి వర్తింపచేస్తారా? అన్న ఆసక్తి నెలకొంది.



పరిశ్రమల వివరాల సేకరణ..

జిల్లాలో ఎన్ని పరిశ్రమలు పూర్తిగా నడుస్తున్నాయో లేదో, ఇతర వివరాల సేకరణ ఈ ర్యాంప్ సర్వే ఉపయోగపడుతుంది. జిల్లాలో మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల స్థితిగతులు తెలుస్తాయి. భారీ మిషనరీతో రూ.50 కోట్లకు మించని వాటి వరకు సర్వే ప్రక్రియలో తీసుకున్నాం. మార్కెటింగ్, స్కిల్డ్ లేబర్, ఏదైనా ఇబ్బందులుంటే వాటి పరిష్కారానికి సహకారం అందిస్తాం. కొత్తగా రుణాలేమి ఇవ్వం. వాటిల్లో సౌకర్యాలు పెంపునకు చర్యలు తీసుకుంటాం.

పి.సుబ్రహ్మమణ్యేశ్వరరావు, పరిశ్రమల కేంద్రం జీఎం

298 మోడల్ ప్రైమరీ స్కూళ్లు

- ఐదు రకాల బడులపై కసరత్తు పూర్తి
- ప్రస్తుత పాఠశాలల్లో ఒక్కటీ మూతపడకుండా అన్నీ కొనసాగేలా చర్యలు
- సర్‌ప్లస్ స్కూల్ అసిస్టెంట్లు 431, ఎస్జీటీలు 35 మంది
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఎమ్మెల్యేల పరిశీలన, అనుమతులకు అధికారులు

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీ కరణలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తం గా ఏర్పాటు చేయతలపెట్టిన ఐదు రకాల బడులపై జిల్లాకు సంబంధం చి స్పష్టత వచ్చింది. అయితే దీనిని అధికారికంగా ధ్రువీకరించాలి. జిల్లాలోని 27 మండలాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన 111 క్లస్టర్ల పరిధిలోని 594 పంచాయతీల్లో ఎల్‌కేజీ, యూకేజీ, ఒకటి, రెండో తరగతిలతో కూడిన ఫౌండేషనల్ స్కూళ్లు 218, ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఉండే మోడల్ ప్రైమరీ స్కూళ్లు 298, సహ జ సిద్ధమైన అడ్డంకుల కారణంగా పున ర్వ్యవస్థీకరణకు అవకాశం లేనందున ఎల్‌కేజీ, యూకేజీలతో పాటు, ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు బోధించే బేసిక్ ప్రైమరీ స్కూళ్లు 843 ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఇవి గాక ప్రాథమికోన్నత పాఠశాలలు 49, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు లేదా ఆరో తరగతి నుంచి ఇంట ర్ వరకు బోధించే హైస్కూళ్లు 204 కలిపి జిల్లాలో మొత్తం 1,612 ఉండను న్నాయి. ఇపుడున్న ప్రభుత్వ పాఠశాలల్లో పునర్వ్యవస్థీకరణ అనంతరం ఏ ఒక్కటీ మూసివేయాల్సిన పరిస్థితులు తలెత్తకుం డా ఐదుబడుల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక నూతన బడుల విధానంలో ఉపాధ్యాయులు ఎస్జీటీలు 3,322 మంది అవసరమవుతారని అంచనా వేయగా, ప్రస్తుతం వున్న ఎస్జీటీల్లో 35 మంది సర్‌ప్లస్ (మిగులు) టీచర్లుగా ఉంటారు. కాగా స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో ప్రస్తుతం 3,427 మంది పని చేస్తుండగా, వీరిలో 2,996 మంది అవసరమని గుర్తించగా, మిగతా 431 మంది మిగులు ఉపాధ్యాయులుగా తేల్చారు. కొత్త పాఠశాలల విధానంపై రూపొందించిన రోడ్ మ్యాప్‌పై కలెక్టర్ ఆమోదం శుక్రవారం తీసుకుని ప్రభుత్వానికి పంపిస్తారు. అక్కడ అనుమతులు రాగానే, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నియోజకవర్గాల వారీగా ప్రత్యేకాధికారులు, ఎంఈవోలు ఎమ్మెల్యేల వద్దకు ప్రతిపాదిత వివరాలను తీసుకెళ్లి అనుమతిని తీసుకునే క్రమంలో ఏవైనా సూచనలు వారి నుంచి వస్తే స్వీకరిస్తారు. ప్రతిపాదిత ఐదురకాల బడులపై సంబంధిత పాఠశాలల ఎస్ఎం సీల ఆమోదాన్ని తీసుకోవడంతో పాటే సవరణలు వస్తే స్వీకరించి, క్రోడీకరించిన అనంతరం ప్రభుత్వానికి తుది ఆమోదం నిమిత్తం పంపిస్తారు. ఆపై వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారం భించడానికి కసరత్తు దాదాపు పూర్తయింది.

స్వర్ణ పంచాయతీలు!



- ప్రత్యేక వెబ్‌సైట్ రూపకల్పన
- త్వరలో అందుబాటులోకి డిజిటల్ సేవలు
- ఇళ్ల పన్నులు సహా అన్నిరకాల చెల్లింపులు ఆన్‌లైన్‌లోనే..
- అవినీతి, అక్రమాల నిరోధానికి ఫుల్‌స్టాప్

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల్లో వివిధరకాల పన్నుల వసూళ్లు, ఇతర ఆదాయాలకు సంబంధించి అక్రమాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వర్ణ పంచాయతీ పేరుతో కొత్తగా వెబ్‌సైట్‌ను రూపొందించి సంబంధిత పంచాయతీకి ఆన్‌లైన్‌లో పన్నులు చెల్లింపునకు శ్రీకారం చుట్టింది. పంచాయతీకి సంబంధించి అన్ని చెల్లింపులు ఆన్‌లైన్‌లో నిర్వహించేలా డిజిటలైజేషన్ చేస్తోంది. ఈ కారణంగా పంచాయతీల్లో, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది. పంచాయ తీలకు ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక సంఘాల నిధులు కాకుండా ఇళ్ల పన్నులే (సాధారణ నిధులు) ప్రధాన ఆదాయ వనరు. ఇతరత్రా దుకాణ ఫీజులు, చెరువులు లీజులు, సెల్‌టవర్ ఫీజు, ఆస్తిపన్ను వంటివి వస్తూ ఉంటాయి. పంచాయతీ సిబ్బంది ఇంతవరకు వాటిని నగదు రూపంలో నేరుగా ఆయా వ్యక్తుల సంస్థల నుంచి వసూలు చేసేవారు. దీంతో పంచాయతీ పరిధిలో ఎంత పన్ను వసూలు కావాలి, ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఎంత వసూలైంది, బకాయిలు ఎంత అన్న సమాచారం ఉండేది కాదు. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది సిబ్బంది అవినీతికి పాల్పడడం, నిధులు సొంత అవసరాలకు వాడుకోవడం వంటివి చేస్తుండేవారు. ఈ క్రమంలో పంచాయతీ ఆదాయ వనరుల్లో అవినీతి, అక్రమాలు, నిధులు దుర్వినియోగాన్ని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించేందుకు ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు శ్రీకారం చుట్టుతూ స్వర్ణ గ్రామ పంచాయతీ వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. లావాదేవీలను స్వర్ణ పంచాయతీ పేరిట ఆన్‌లైన్ ద్వారా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతిరోజు పంచాయతీకి వచ్చిన ఆదాయం, ఖర్చులు తెలుస్తుంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు నివాస గృహాలకు సంబంధించిన పన్నుల సమాచారాన్ని ఆయా కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. స్వర్ణపంచాయతీ వెబ్‌సైట్‌లో ఇళ్ల షాపు, పరిశ్రమ విస్తీర్ణం, హద్దులు, యజమాని వివరాలు, ఏడాదికి ఎంత పన్ను చెల్లిస్తున్నారు వంటి వివరాలను నమోదు చేస్తారు. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలోని 540 పంచాయతీల్లో డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. పన్నుల చెల్లింపుతో పాటు పంచాయతీ ద్వారా ధ్రువపత్రాలు, భవన నిర్మాణ అనుమతులు పొందవచ్చు.



ద్వారకాతిరుమల శ్రీవారి హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

చినవెంకన్న హుండీ ఆదాయం రూ 3.11 కోట్లు

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల చిన వెంకన్నకి హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. 30 రోజుల కాలానికి జరిగిన ఈ లెక్కింపులో శ్రీవారికి నగదు రూపేణా రూ 3.11 కోట్లరూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ ఇన్‌చార్జ్ ఈవో వేంద్ర త్రినాథరావు తెలిపారు.ప్రమోద కల్యాణమండప ఆవరణలో గురువారం భద్రతా ఏర్పాట్ల నడుమ హుండీల లెక్కింపు నిర్వహించారు. 3, 11, 12, 33 రూపాయల నగదుతో పాటు కానుకల రూపేణా 305 గ్రాముల బంగారం, 6.455 కేజీల వెండి లభించినట్లు ఈవో వివరించారు. రద్దయిన పాతనోట్లు రూ.500 (38), 1000 (3), 2000 (20)తో పాటు విదేశీ కరెన్సీ లభించింది.

రేపు కొల్లేరు జోన్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఎంపికలు

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):కొల్లేరుజోన్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఎంపికలను ఈనెల 8వ తేదీ ఉదయం ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఏలూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురంలో మార్చిలో ఏపీ సూపర్‌లీగ్ మెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనేందుకు ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలకు చెందిన పురుష ఫుట్‌బాల్ క్రీడాకారులు 8వ తేదీ ఉదయం 7.30 గంటల కల్లా స్టేడియంలో హాజరు కావాలన్నారు. ఎంపికైన క్రీడా కారులు సూపర్‌లీగ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో కొల్లేరు జోన్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారని పవన్ కుమార్ తెలిపారు. ఏపీ ఎఫ్ఏ కొల్లేరు జోన్ కోఆర్డినేటర్ వై.శేషగిరి రావు సమక్షంలో ఎంపిక పోటీలు జరుగుతాయని తెలిపారు.



ఆంజనేయనాయుడిని అభినందిస్తున్న ఆర్డీవో దాసిరాజు

అథ్లెటిక్స్‌లో నరసాపురం వాసికి బంగారు పతకం

నరసాపురం టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కేరళలో సెకండరీ హైస్కూల్ స్పోర్ట్స్ విభాగంలో 6వ జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు నరసాపురం చినమామిడిపల్లికి చెందిన ఆంజనేయనాయుడు పాల్గొన్నారు. 40 ఏళ్ళ విభాగంలో నిర్వహించిన డిస్క్‌త్రో పోటీలో రాయుడు బంగారు పతకం సాధించారు. ఆర్డీవో దాసిరాజును గురువారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో కలవగా బోకే అందించి అభినందించారు. తహసీల్దార్ రాజరాజేశ్వరి, బళ్ళ తాతాజీలు పాల్గొన్నారు.



వాసవీ శాంతి ధామ్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

వాసవీ శాంతిధామ్‌లో వార్షికోత్సవ పూజలు

పెనుగొండ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పెనుగొండ వాసవీ శాంతి ధామ్‌లో వాసవీ కన్యకా పరమేశ్వరి 90 అడుగుల విగ్రహ ప్రతిష్ఠ ఆరవ వార్షికోత్సవాల సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజారోహణం, గోమాత పూజలతో వార్షికోత్సవాలు ప్రారంభించారు. 300 మంది సువాసినులతో 102 కేజీల పసుపు, 102 కేజీల కుంకుమతో లలితా సహస్ర నామపారాయణతో అమ్మవారికి పూజ చేశారు.

ఉపాధి కూలీల కుటుంబాల్లో వెలుగులు

స్వయం ఉపాధి లక్ష్యంగా అడుగులు

వివరాల సేకరణలో అధికారులు



90 రోజులపాటు వివిధ కోర్సుల్లో శిక్షణ

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం వేతనదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఉన్నతి పథకం కింద స్వయం ఉపాధికి అవసరమైన శిక్షణ అందించేందుకు రంగం సిద్ధం చేసింది. ఉపాధి హామీ పథకం కూలీల కుటుంబాల్లో ఉన్న వారికి వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక బలోపేతానికి చర్యలు తీసుకోనున్నారు. 2023-24లో 100 రోజులు పనిదినాలు పూర్తి చేసుకున్న కూలీలకు ఈ పథకానికి అర్హులు. 10వ తరగతి పూర్తి అయిన వేతనదారులు లేదా వారి పిల్లలకు కుటుంబ పోషణకు ఉపయోగపడే వివిధ కోర్సుల్లో శిక్షణ అందించనున్నారు. 18 నుంచి 35 ఏళ్ళ లోపువారు చేరవచ్చు. విద్యార్హతను బట్టి శిక్షణకు ఎంపిక చేసుకోవచ్చు. కాగా ఇప్పటికే అధికారులు వేతన దారుల వివరాలు సేకరించే పనిలో పడ్డారు. ప్రభుత్వం ఇవ్వనున్న శిక్షణ గురించి తెలియజేస్తున్నారు. వేతనదారులు లేదా వారి పిల్లలు ఏ రంగంలో శిక్షణ పొందుతారో తెలుసుకుంటారు.

90 రోజుల పాటు శిక్షణ

శిక్షణకు ఎంపికైన ఉపాధి కూలీలు లేదా వారి పిల్లలకు 31 రంగాలకు సంబంధించి 215 కోర్సుల్లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారు. శిక్షణా కాలంలో రోజుకు రూ.300 చొప్పున అందిస్తారు. మొత్తంగా 90 రోజులకు గాను రూ.27 వేలు భృతిగా చెల్లిస్తారు. కుట్టు, ఎంబ్రాయిడరీ, ఎలక్ట్రిక్, డ్రైవింగ్, ప్లంబింగ్ తదితర రంగాల్లో శిక్షణ అందించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 3 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు ఉన్నాయి. వారంతా ఉపాధి పనులు చేస్తున్నారు. 100 రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న కుటుంబ వివరాలను సేకరిస్తున్నామని సేకరించి ఎంపిక చేసిన వారిని స్కిల్ డెవలప్‌మెంట్ శాఖకు అప్పగిస్తామని ఏలూరు డ్వామా అధికారులు తెలిపారు.

అందంగా.. ఆహ్లాదంగా..



దెందులూరులో పెరటి తోటల పెంపకం పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీడీ శారద



చల్లచింతలపూడిలో అంగన్‌వాడీ కేంద్రం

బాల్యం ఆట పాటలతో ఆనందంగా.. ఆరోగ్యంగా ఉండే విధంగా అంగన్‌వాడీలు సరికొత్త రూపు దిద్దుకుంటున్నాయి. బాలింతలు, గర్భిణులకు పోషకాహారంతో పాటు తాజా కూరలు అందిస్తూ వారి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అంగన్ వాడీ కేంద్రాలను పచ్చదనంతో పునరుజ్జీవం పోయడంతో పాటు కేంద్రాల పటిష్టతపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది..

(ఏలూరు-ఆంధ్రజ్యోతి),ఫిబ్రవరి 6: ఐదేళ్ల వైసీపీ పాలనలో సంస్కరణల పేరుతో ఏదో చేసేస్తామని చెప్పి చివరికి ఏమీ చేయకుండానే అంగన్‌వాడీ కేంద్రాలను అథోగతి పాల్జేశారు. పాల ప్యాకెట్ మొదలు, పిల్లలకు ఇచ్చే చిక్కీలపై జగన్‌రెడ్డి బొమ్మలతో రోతెక్కిన ఈ కేంద్రాలు ఇప్పుడిప్పుడే పచ్చని వాతావరణంలో అందంగా దర్శనమిస్తున్నాయి. ఆట పరికరాలు, అందమైన బొమ్మలు, డిజిటల్ స్క్రీన్‌లు, ఏర్పాటుతో చిన్నారులు బడిలోకి వెళ్లేందుకు బుడిబుడి అడుగులు వేసేలా చేస్తున్నారు. 3 నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు అంగన్‌వాడీ ఒడిలో ఓనమాలు దిద్దుకుని ఇంగ్లీష్ మాటలతో స్కూళ్లల్లోకి చేరేలా ఈ కేంద్రాలను తీర్చిదిద్దుతున్నారు. ఏలూరు జిల్లాలో పది సీడీపీవో ప్రాజెక్టుల కార్యాలయాల పరిధిలో 2,225 కేంద్రాల్లో మొత్తం 1,24,078 మంది అంగన్‌వాడీ సేవలను పొందుతున్నారు. గర్భిణులు 7,669 మంది, బాలింతలు 10,315 మంది, ఆర్నెళ్లలోపు చిన్నారులు 8,989 మంది,7 నెలలు నుంచి 36 నెలల వయసు కలిగిన చిన్నారులు 48,810 మంది, 3 నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులు 48,295 మంది ఉన్నారు.

కూరలు పండించి అందిస్తున్నాం



అంగన్‌వాడీ కేంద్రం(112) నెంబర్ పరిధిలో పోషణ వాటిక కింద సేంద్రియ పద్ధతిలో ఆకుకూరలు, కూరగాయలు సాగు చేస్తున్నాం. పాలకూర, చుక్క కూర, గోంగూరతో పాటు సొర, బీర, దోసకాయలను కేంద్రం అవసరాలకు అనుగుణంగా పెంచుతున్నాం. వీటిని బాలింతలు, గర్భిణులకు ఉచితంగా ఇంటికి అంది స్తున్నాం. ఇలా ఆకుకూరలు పండించడం ఎంతో ఆనం దంగా ఉంది.

రంగమ్మ, టీచర్, దెందులూరు

ఆనందకరమైన బాల్యానికి చేయూత

మౌలిక వసతులకు దూరంగా ఉన్న 855 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందించడం వరకే పరిమితం చేయకుండా ఆరోగ్యం, ఆనందకరమైన బాల్యానికి చేయూతను ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వం సక్షం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇదే ఇప్పుడు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా అంగన్‌వాడీల రూపు రేఖల్ని మారుస్తోంది. కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం లేనివాటిని గుర్తించింది. ఎక్కడెక్కడ మరమ్మతులు చేయాలో నివేదిక రూపొందించింది. పోషణ వాటికలు, ఇంకుడుగుంతలు, చిన్నారులకు ఆట వస్తువులు,ఎల్‌ఈడీ స్క్రీన్లు,తాగునీటి శుద్ధికి యంత్రాలను ఏర్పాటు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నారు.పిల్లలకు వివిధ ఆకృతులతో తయారు చేసిన బొమ్మలు వారికి చూపించడం, వారికి నేర్పించ డంతో పాటు వారిని బడివైపు ఆకర్షించే కార్య క్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలు కేంద్రాల్లో ఆట పరికరాలు ఏర్పాటు చేశారు.



ఇంకుడు గుంత ఏర్పాటు చేసిన దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక సౌకర్యాలు

855 కేంద్రాల్లో పోషణ వాటిక అమలు

త్వరలో వాటర్ ప్యూరిఫైర్లు, డిజిటల్ ఎల్‌ఈడీ స్క్రీన్లు

మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలకు చెక్

పోషక కూరల పెంపకం ..

పోషణ వాటిక కార్యక్రమం కింద ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి రూ.10 వేలను ప్రభుత్వం కేటాయించింది. కేంద్రం వద్ద స్థలం అందుబాటులో ఉంటే సేంద్రియ విధానంలో కూరగాయలు, ఆకుకూరలు పండించి వాడుకునేలా చర్యలు తీసుకుంటోంది. స్థలం లేని పక్షంలో మూడు కేంద్రాల పరిధిలో పెంచి, అన్ని చోట్లకు తరలిస్తున్నారు. పిల్లలు, గర్భిణులకు వండే వంటల్లో వాడుతున్నారు.

ఇంకుడు గుంతల ఏర్పాటు

వర్షాకాలంలో నీరు వృధా కాకుండా ఉండేందుకు ఈ నీటిని మొక్కలు వాడుకోవడంతో పాటు, భూగర్భ జలాలు పెంపు దిశగా ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. ఒక్కో కేంద్రంలో రూ.16 వేలతో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు సాగుతున్నాయి. వృధా జలాలను ఒడిసి పట్టుకోవడానికి ఇది ఉపయుక్తం కానుంది.

మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం

అంగన్‌వాడీల్లో టాయిలెట్లు, మంచినీటి సౌకర్యం లేక కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు చాలా ఇబ్బందులు పడ్డారు. పిల్లల కోసం వేరే ప్రాంతాల నుంచి నీళ్లను మోసుకు వ చ్చేవారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు మంచినీటి కనెక్షన్లకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. కొత్తగా టేకప్ చేసిన కేంద్రాల్లో భాగంగా 227 కేంద్రాల్లో రూ.36 వేల చొప్పున మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మంచినీటి కనెక్షన్లు ఏర్పాటుకు రూ.17 వేలు వెచ్చించ నున్నారు. ఇవి కూడా ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేస్తున్నారు.

ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నాం

తల్లిబిడ్డ ఆరోగ్య పరిరక్షణ, బాలల శారీరక, మానసిక ఎదుగుదలకు కేంద్రాల వద్ద ఆహ్లాదకరమైన వాతా వరణం ఏర్పాటు చేస్తున్నాం. .కార్టూన్లు, బొమ్మలు, ఆటలు, పాటలు, చిట్టికథలు, తదితర వాటిని ఎల్‌ఈడీ తెరలపై చూపుతూ ఆసక్తిగా బోధించేందుకు రాష్ట్ర కార్యాలయం నుంచి ఎల్‌ఈడీ స్క్రీన్లు రావాల్సి ఉంది. మంచినీరు, మరుగుదొడ్లు, బల్లలు, కుర్చీలు, ఫర్నీచర్, ఏర్పాటుతో పాటు బోధనకు దృశ్య, శ్రవణ విద్యకు అవసరమైన పరికరాలు సమకూర్చుతున్నాం.

ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ శారద



ఐఎస్ జగన్నాథపురంలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయం.. అలంకరణలో స్వామివారు.. క్యూలైన్ల ఏర్పాటు

రేపటి నుంచి నరసింహస్వామి కల్యాణోత్సవాలు

10న ఉదయం కల్యాణం, 12న చందనోత్సవం

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సుందరగిరిపై కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. భీష్మ ఏకాదశి పర్వదినం మొదలు 13 వరకూ జరగనున్న కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. చినవెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమై మండలంలోని ఐఎస్ జగన్నాథపురంలో కొలువైన లక్ష్మీనారసింహుని కల్యాణ మహోత్సవాల నిమిత్తం ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్ల నిర్మాణాలు ,విద్యుత్ దీపాలంకరణ పనులు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు స్వామివారిని, కనకవల్లీ, లక్ష్మీ అమ్మవార్లను పెండ్లికుమారుడు, పెండ్లి కుమార్తెలుగా చేస్తారు. సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణ, 9న నిత్య హోమాలు, మూలమంత్ర హవనాలు జరగనున్నాయి. 10న ఉదయం 11-10 గంటలకు స్వామివారి కల్యాణమహోత్సవం జరుగుతుందన్నారు. 11న నిత్య హోమాలు, గ్రామోత్సవం, 12న పంచామృతాభిషేకాలు, శ్రీచందనోత్సవం, ధ్వజ అవరోహణ, 13న సాయంత్రం జరగనున్న ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్ప యాగంతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఎంపీ రమణ

భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకూడదు

పట్టిసీమ మహా శివరాత్రి ఉత్సవాలపై ఆర్డీవో సమీక్ష

ఏలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉత్సవ కమిటీ ఛైర్మన్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంపీ రమణ అధికారులకు సూచించారు. గురువారం పట్టిసీమ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో రెండో సమీక్షా సమావేశంలో పలు శాఖల అధికారులు తమ శాఖల తరపున చేపట్టనున్న పనులను వివరించారు. పట్టిసీమ ఉత్సవ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ విశ్వనాథ రాజు మాట్లాడుతూ దేవస్థానం తరపున గతేడాది ఏర్పాటు చేసిన విధంగా చలువ పందిళ్ళు 200 మీటర్ల మేర షామియానా ఏర్పాటు చేస్తా మన్నారు. క్యూలైన్లలో భక్తులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేస్తామన్నారు. ఉచిత ప్రసాదం, అన్నదానం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేస్తామన్నారు. పోలీసు అధికారుల సమన్వయంతో రద్దీని అతిక్రమించి ఎలాంటి లోటు పాట్లు రాకుండా చూస్తామన్నారు. అఖండ గోదావరి రివర్‌బండ్, ఆర్అండ్‌బీ, ఆర్టీసీ, ఏపి టూరిజం శాఖ, మోటార్ వెహికల్ తనిఖీ, ట్రాన్స్‌కో ,అటవీ , వైద్యశాఖ, మత్స్యశాఖ, ఆర్‌డబ్ల్యుఎస్ , పట్టిసీమ పంచాయతీ అధికారులు తమ పరిధిలో చేయనున్న పనులను వివరించారు. ఏపి ట్రాన్స్‌కో డీఈఈ గోపాలకృష్ణ గత పొరపాట్లు పునరావృతం కాకుండా లైటింగ్ కాంట్రాక్టర్లు విద్యుత్ శాఖ సిబ్బంది ఆదేశాల అనుసారం పని చేయాలన్నారు. మత్స్య శాఖ అధికారులు గతేడాది ఉత్సవాలకు మత్స్య కారులకు ఇవ్వవలసిన 3 లక్షల రూపాయల బకాయిలు ఇస్తేనే గానీ వారు సహకరించేలా లేరనడంతో ఉత్సవాల అనంతరం చెల్లిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. వైద్యాధికారులు తమకు అత్యవసర పరిస్థితుల్లో వినియో గించుకోవడానికి స్పీడు బోటు కావాలని కోరారు. గత ఏడాది విద్యుత్ ప్రమాద సంఘటన నేపథ్యంలో అంబులెన్సు, ఆక్సిజన్ అందుబాటులో ఉంచాలని తహసీల్దారు వైద్యశాఖ అధికారులకు సూచించారు.పంచాయతీ కార్యదర్శి విజయకుమారి మాట్లాడుతూ ప్రతి ఏడాది పంచాయతీ నిధు లతో ఉత్సవాల ఏర్పాట్లు చేయడం వల్ల పంచాయతీ 50 లక్షల రూపాయల లోటు బడ్జెట్‌లో ఉందని, ఉత్సవ ఏర్పాట్లలో ఇసుక తిన్నెల్లో చలువ పందిళ్ళు, మరుగుదొడ్లు, బట్టలు మార్చుకునే గదులు నిర్మించేందుకు టెండర్లకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. తమకు ఉత్సవ ఖర్చుల నిమిత్తం దేవదాయశాఖ నుంచి పదిలక్షల రూపాయలు ఇప్పించాలని కోరడంతో సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. దీంతో ఆర్డీవో, ఆలయ ట్రస్టీ, తహసీల్దారు, పంచాయతీ సభ్యులు సుమారు రెండు గంటల సేపు తర్జన భర్జనలు పడి విషయం ఎటూ తేలకపోవడంతో మూడో సమా వేశంలో ఈ విషయంపై స్పష్టత ఇస్తామని సమావేశాన్ని ముగించారు. ఆలయ ట్రస్టీ కొచ్చర్లకోట వెంకట జగన్నాధరావు, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దారు సాయిరాజు, డీఎల్‌పీవో నజీముల్లా తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్దీపాల కాంతుల్లో ఆలయం

అంతర్వేది లక్ష్మీనరసింహుని కల్యాణం చూతము రారండి..

నేడు అర్ధరాత్రి దాటిన తర్వాత 12:55 గంటలకు కల్యాణం

అంతర్వేది, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బుగ్గన చుక్కతో సిగ్గులు ఒలకపోస్తూ రథసప్తమి నాడు పెండ్లి కుమారుడిగా దర్శనమిచ్చిన అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి శుక్రవారం రాత్రి ఉభయ దేవేరులను పరిణయమాడేందుకు సిద్ధమయ్యారు. పంచ భూతాల సాక్షిగా అఖండ జన సందోహం నడుమ ప్రతి ఏటా మాఘమాసంలో కనుల పండువగా జరిగే శ్రీనారసింహుడి కల్యాణం చూసేందుకు రెండు కళ్లూ చాలవు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12:55 గంటలకు (తెల్లవారితే శనివారం) స్వామి కల్యాణానికి అధికారులు ఘనంగా ఏర్పాట్లు చేశారు.

1600 మంది పోలీసులతో బందోబస్తు : ఎస్పీ

కల్యాణోత్సవాల సందర్భంగా బందోబస్తు పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు.స్వామివారి కల్యాణ మండపం వద్ద గురువారం బందోబస్తుపై సమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ 1600 మంది పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ కోసం కేటాయించామన్నారు. తొమ్మిది విభాగాలుగా కేటాయిస్తూ ఒక ఎస్పీ, ఒక ఏఎస్పీ, 10 మంది డీఎస్పీలు, 40 మంది సీఐలు, 100 మంది ఎస్ఐలు ముఖ్య ఘట్టాల వద్ద విధులు నిర్వహిస్తారు. వన్‌వే రూట్‌ను ప్రతీఒక్కరూ ఫాలో అయ్యేలా పూర్తిస్థాయి భద్రతా చర్యలు ఏర్పాటు చేశాం. 20 డ్రోన్ కెమెరాల పర్యవేక్షణతో పాటు వంద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూములో పర్యవేక్షిస్తున్నామన్నారు. కల్యాణోత్సవం, వాహన సేవలు, రథోత్సవంలో బారికేడ్లు ఏర్పాటు చేసి ఎటువంటి తొక్కిసలాట జరగకుండా పూర్తిస్థాయి భద్రతా చర్యలు ఏర్పాటు చేశాం. బీచ్, స్నాన ఘట్టాల వద్ద బందోబస్తు సిద్ధం చేసినట్టు తెలిపారు. కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్, రాజోలు సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐ కె.దుర్గాశ్రీనివాస్ పాల్గొన్నారు.



కల్యాణోత్సవాల్లో విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీసు అధికారుల, సిబ్బంది



పంటుపై ప్రయాణిస్తున్న ఎస్పీ నయీం

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

పరిమితికి మించి పంటు ఎక్కించుకోవద్దు : ఎస్పీ నయీం

నరసాపురం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నేరాలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యక్రమాలు పెరిగిపోయాయని వీటి నియంత్రణకు అవసరమైన చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నయీం అస్మి అన్నారు. గురువారం పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు, ప్రమాదాలు తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. దాతల సహకారంతో సీసీ కెమెరాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. నివాసాలు, దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.అంతకుముందు మాధవాయిపాలెం- సఖినేటిపల్లి రేవుల్ని పరిశీలించారు. పంటుపై గోదావరి దాటారు. ప్రయాణికులు, వాహనాల సంఖ్య, పంటు సామర్థ్యం, లైఫ్‌జాకెట్లు తదితర విషయాలను పాటదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అంతర్వేది కల్యాణం జరుగుతున్నందున్న ఎక్కువ మంది ప్రయాణికులు ఈరేవుల గుండా పంటు దాటే అవకాశం ఉందన్నారు. పరిమితికి మించి ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గజ ఈతగాళ్ల, పోలీస్ బందోబస్తు రేవుల్లో తిరునాళ్ల ముగిసే వరకు విధుల్లో ఉండాలని ఎస్పీ ఆదేశించారు. డీఎస్పీ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ భీమారావు, డీఎస్పీ శ్రీవేద, సీఐలు యాదగిరి, దుర్గాప్రసాద్, ఎస్సైలు పివెంకటసురేష్, సిహెచ్ జయలక్ష్మి, వై నాగలక్ష్మిలు పాల్గొన్నారు.

అంతర్వేదికి ఉమ్మడి జిల్లా నుంచి 45 ప్రత్యేక బస్సులు

భీమవరంటౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ ఉత్సవాలకు పశ్చిమ గోదావరి జిల్లా నుండి 40 బస్సులు, ఏలూరు జిల్లా నుంచి 5 బస్సులు మొత్తం 45 బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి వర ప్రసాద్ తెలిపారు. 7వ తేదీ శుక్రవారం నుంచి 8వ తేదీ శనివారం వరకూ భక్తుల సౌకర్యార్థం భీమవరం నుంచి 15 బస్సులు, నర్సాపురం నుంచి 15 బస్సులు తాడేపల్లిగూడెం నుంచి 10 బస్సులు వయా పిప్పర, యండగండి, భీమవరం, పాలకొల్లు మీదుగా నడుస్తాయన్నారు. తణుకు డిపో బస్సులు 10 బస్సులు వయా పెరవలి, పెనుగొండ, మార్టేరు, పాలకొల్లు మీదుగా నడుస్తాయని తెలిపారు. ఏలూరు కొత్త బస్టాండ్ నుంచి 5 బస్సులు నడుపుతున్నట్లు వివరించారు. ఈ ప్రత్యేక బస్సులు అన్నీ కోనసీమ జిల్లా మల్కిపురం వరకు నడుస్తాయని వివరించారు.మల్కిపురం నుంచి అంతర్వేదికి ఆర్టీసీ బస్సులు ఉంటాయన్నారు.

మాధవాయిపాలెం రేవులో క్యూలైన్ల ఏర్పాటు



నరసాపురం టౌన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): అంతర్వేదిలో శుక్రవారం రాత్రి స్వామివారి కల్యాణాన్ని చూసేందుకు వేలాది మంది మాధవాయిపాలెం రేవు దాటుతుంటారు. దానికి అనుగుణంగా అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. రేవులో బారికేడ్లతో పాటు వచ్చి వెళ్లే వారికి ఇబ్బందులు లేకుండా కర్రలతో క్యూలైన్లు కట్టారు. అంతర్వేది వెళ్లేందుకు ఈమార్గం దగ్గర కావడంతో చాలా మంది స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి భారీగా తరలివస్తుంటారు. వీరంతా రైళ్లు, బస్సుల ద్వారా వచ్చి పట్టణం మీదుగా రేవు దాటి అంతర్వేది వెళుతుంటారు. దానికి అనుగుణంగా పురపాలక సంఘం రేవు వద్ద టెంట్లు వేశారు. యాత్రికుల్ని క్యూలైన్ ద్వారా పంపించేందుకు లైన్లు వేశారు. రేవులో యాత్రికులు అవస్థలు పడకుండాతాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంపులు వంటివి ఏర్పాటు చేశారు.



పర్యవేక్షించే అధికారులేరీ..?

నో స్కానింగ్!

నిర్వాహకుల కాసుల కక్కుర్తికి ప్రజల ప్రాణాలు హరీ..! ఇష్టారాజ్యంగా స్కానింగ్ సెంటర్లు

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : కాసుల కక్కుర్తిలో రోగులు బలవుతున్నారు. నిబంధనలు తమకు వర్తించవనే కొంత మంది జిల్లా అధికారులు, సిబ్బంది వ్యవహరించడంతో ప్రజల ప్రాణాలతో కొంత మంది వైద్యు లు, స్కాన్ సెంటర్ల నిర్వాహకులు, ల్యాబ్ నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు. సీజనల్ వ్యాధులు వచ్చాయంటే వైద్యులు రాసే వైద్య పరీక్షల చిట్టా అంతా ఇంతా కాదు. వాటిని చేయడానికి భారీగా సొమ్ములను వసూలు చేసేస్తు ంటారు. ఒకే వ్యక్తిని వేర్వేరు ల్యాబ్‌ల్లో ఒకే సమయంలో రక్తన మూనాలు పరీశీలన చేయిస్తే వేర్వేరుగా ఫలితాలు వచ్చిన దాఖలాలు జిల్లాలో ఉన్నాయంటే ల్యాబ్‌లు ఏవిధ ంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. క్షేత్ర స్థాయిలో తనిఖీ లు చేయడకుండానే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడంతోనే స్కాన్ సెంటర్లు, ల్యాబ్‌లు జిల్లాలో ఎక్కడబడితే అక్కడ పుట్టగొడుగుల్లా వెలుస్తు న్నాయి. స్కానింగ్, రక్తపరీక్షలకు నిత్యం వేలాది మంది అక్కడకు వెళ్తూనే ఉంటారు. అప్పటి వరకు ఎంతో బాధతో, వేదనతో మానసిక ఒత్తిళ్ళతో ఉన్న రోగులు తమ రక్తపరీక్షల్లో, స్కానింగ్ రిపోర్టుల్లో తమకు ఏముందోననే ఆత్రుతతో ఎదురు చూస్తూ ఉంటారు. వారిచ్చే రిపోర్టులు చూసి ఒక్కోసారి గుండె ఆగిపోయే పరిస్థితులే కనిపిస్తున్నాయి. కాస్తంత ధైర్యం చేసుకుని వేరే ల్యాబ్‌లకు వెళ్ళి పరీక్షలు చేయించుకుంటే వేరే రిపోర్టులు చూసి గుండె కాస్త కుదుటపడుతుందంటే ఎలాంటి రిపోర్టులు ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ల్యాబ్ సెంటర్ల నిబంధనల ప్రకారం ఒక ల్యాబ్ ఏర్పాటు చేయాలంటే ఖచ్చితంగా ఎంబీబీఎస్ వైద్యుని పట్టా ఉండాలి. టెక్నిషియన్లుగా పనిచేయడానికి డీఎంఎల్‌టీ, ఎంఎల్‌టీ సర్టిఫికెట్లు ఉండాలి. ఈ అర్హత కల్గిన వారు ల్యాబ్‌ల్లో పరీక్షలను నిర్వహించాలి. కానీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు అనుమ తిచ్చిన బేసిక్ ల్యాబ్‌లు 100 ఉండగా, ఐ అండ్ ల్యాబ్‌లు మరో పది ఉన్నాయి. స్కానింగ్ సెంటర్లు (ఎంఆర్‌ఐ, సిటీస్కాన్, అల్ట్రాసౌండ్ స్కాన్)లు కలిపి వంద సెంటర్లు వరకు అనుమతులు ఇచ్చారు. 262 ప్రైవేటు ఆసుపత్రులు అనుమతులు తీసుకున్నారు.

> ఏలూరు సుస్మిత డయోగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి రెండు రోజుల క్రితం 60 ఏళ్ల రామతులసి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఆమెకు ఫేస్ మేకర్ ఉందని వైద్యునికి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు తెలిపారు. కాని, వారు ఎలాంటి మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు చేయకుండా ఆమెను మిషన్లో పంపిన వెంటనే తల్లడిల్లి ఆమె ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. అనర్హులు స్కానింగ్ తీయడం వల్లే ఈ ఘోరం జరిగింది. ఇలాంటి పరిస్థితే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా సెంటర్లలో వుంది. కాని అధికారులు తనిఖీ చేస్తే కదా ! కొందరి కాసుల కక్కుర్తికి ప్రజల ప్రాణాలు బలవుతున్నాయి.



స్కానింగ్ సెంటర్ ముందు ఇది అలంకార ప్రాయం కాకూడదు..

ఒక రోగికి స్కానింగ్ చేయాలంటే..

ఎంఆర్‌ఐ స్కానింగ్ సెంటర్లు నిబంధనల ప్రకారం ఒక రోగి స్కానింగ్ చేయాలంటే ముందుగా వైద్యులు రాసిన రిక్విజేషన్ పరిశీలించాల్సి ఉంది. ఆ రిక్విజేషన్ వెనుకే నిబంధనలు ఉంటాయి. అవిఅన్నీ రోగికి అర్థమయ్యేలా తెలియజేసి వివరాలు అడిగిన తరువాతే స్కానింగ్‌కు పంపాల్సి ఉంది. ముఖ్యంగా ఏమైనా ఆపరేషన్లు జరిగినప్పుడు కృత్రిమ వస్తువులు, మిషన్లు శరీరంలో అమర్చితే ఖచ్చితంగా అలాంటి వారికి ఎంఆర్‌ఐ స్కాన్‌ను జీవితంలో తీయకూడదు. వాటిని తొలగించిన తర్వాతే తీస్తారు. సాధారణంగా ఎముకలకు సంబంధించి ఆపరేషన్ జరిగినప్పుడు ఖచ్చితంగా వారికి రాడ్లను అమర్చుతారు. అవి ఉన్నంత కాలం ఎంఆర్‌ఐ స్కానింగ్ సాధ్యపడదు. మరికొంత మందికి కృత్రిమ వైద్య పరికరాలను శరీరంలో అమర్చుతారు. పేస్‌మేకర్ ఇతర పరికరాలను వివిధ అవయవాలకు అవసరాన్ని బట్టి అమర్చుతారు. అలాంటి వారికి కూడా ఎట్టి పరిస్థితుల్లో ఎంఆర్‌ఐ స్కాన్ తీయకూడదు. దంత వైద్యులు కూడా కృత్రిమ దంతాలను అమర్చేటప్పుడు కొన్ని డెంటల్ ఇంప్లాంట్స్ అమర్చుతూ ఉంటారు. ఇలాంటి వారికి కూడా ఎంఆర్‌ఐ స్కాన్ తీయడానికి సాధ్యపడదు. సాధారణంగా స్కాన్ సెంటర్లలో స్కాన్ తీసే ముందు రోగిని కాని, రోగి బంధువులను కాని వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని స్కానింగ్‌లకు అనుమతించాల్సి ఉంది. వారి వద్ద ఎలాంటి ఇనుప వస్తువులు కాని, పిన్నిసులుకాని, చంపీన్నులు కాని, చిల్లర కాయిన్స్ కాని ఏమి లేకుండానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముందస్తుగానే మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేయాల్సి ఉంది. కానీ రోగులు స్కానింగ్‌ల కోసం స్కానింగ్ సెంటర్లకు వందలాది మంది రావడంతో ఇవన్నీ తనిఖీలు చేసే సమయం లేకపోవడంతో వచ్చిన పేషెంట్‌ను వచ్చినట్లుగా స్కానింగ్ మిషన్‌లోకి పంపిచేస్తున్నట్లు తెలుస్తుంది.

నిబంధనలకు తిలోదకాలు

స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలంటే ఖచ్చితంగా రేడియోలజిస్టు ఉండాలి. అంతేకాకుండా డిప్లమో మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ (2 ఏళ్ళ కోర్సు)లేదా బీఎస్సీ రేడియోలజీ డిగ్రీ కోర్సు సర్టిఫికెట్ ఉన్న టెక్నిషియన్ ఉండాల్సి ఉంది. కానీ ఈ అర్హతలు కలిగిన సర్టిఫికెట్లు ఎవరివో తీసుకువచ్చి లైసెన్సులు పొందేస్తున్నారు. ఆ లైసెన్సు పొందిన వారు మాత్రం ఆ స్కాన్ సెంటర్లో ఎక్కడా కానరావడం లేదు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేసి గత ఏడాది 50 మంది స్కానింగ్ సెంటర్లకు షోకాజు నోటీసులు జారీ చేశారు. కాని ఒక్క ల్యాబ్‌పై కాని స్కానింగ్ సెంటర్‌పై కాని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కొంతమంది అవినీతితోనే స్కాన్ సెంటర్లకు అభయ హస్తం ఇస్తూ ఆ స్కాన్ సెంటర్‌లపై విచారణ తూతూ మంత్రంగా చేసి స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు అనుకూలంగా నివేదికలు ఇచ్చి పక్కదారి పట్టిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడానికి సహకరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన పూనం మాలకొండయ్య ల్యాబ్‌లపై దాడులు నిర్వహించి క్రిమినల్ కేసులు నమోదు చేయించారు. నాణ్యత లేని వైద్య పరికరాలు వాడినా కేసులు నమోదు చేస్తామని అప్పట్లో హెచ్చరికలు జారీ చేయడం, అధిక ధరలు వసూలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ప్రజలకు మెరుగైన సేవలు అందాయని ప్రజల నుంచి ఆనాడు హర్షం వ్యక్తమైంది. నేడు కూడా ఉన్నతాధికారులు తక్షణం జిల్లాలోని ల్యాబ్‌లు, స్కాన్ సెంటర్లను ప్రక్షాళన చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


కోడేరులో ఇసుక ర్యాంప్(ఇన్‌సెట్‌లో) కొడమంచిలి లో ఏర్పాటు చేయనున్న ఇసుక స్టాక్ పాయింట్

ర్యాంపులు ఉన్నా.. ఇసుక సున్నా!

- ఎదురుగా గోదావరిలో ఇసుక ఉన్నా.. తవ్వుకోలేని దుస్థితి
- ఆచంట ప్రజల నిర్వేదన.. మూతపడ్డ ర్యాంపులు తెరవాలని విన్నపం

ఆచంట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్మాణ రంగం ఊపందుకున్నది. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసి తీసుకువచ్చినప్పటికి ఆచంట నియోజకవర్గంతోపాటు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఇసుక అందుబాటులో లేకపో వడంతో ఇతర ప్రాంతాలకు వెళ్ళి ఇసుకను తెచ్చుకుంటున్నారు. దీంతో రవాణా చార్జీలు ఎక్కువ కావడంతో ఇసుక వినియోగదారులు త మ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆచంట నియో జకవర్గంలో సిద్ధాంతం, నడిపూడి, కోడేరు, కరు గోరుమిల్లి నాలుగు ర్యాంప్‌లు ఉన్నప్పటికి నేటి వరకు ఏ ర్యాంప్ ప్రారంభించని పరిస్థితి నెల కొంది. ఇటీవల నడిపూడి ర్యాంప్ ప్రారంభించిన ప్పటికి ర్యాంప్‌కు సంబంధించి అధికారులు పలు నిబంధనలు పెట్టడంతో ఈ ర్యాంప్ మూ తపడింది. అప్పటి నుంచి నియోజకవర్గంలో నాలుగు ర్యాంప్‌లు నేటికి ప్రారంభించని పరి స్థితి నెలకొంది. ఈ ప్రాంత ప్రజలు ఇసుక కోసం వేరే ప్రాంతానికి వెళ్ళడం, ఎక్కువ ఖర్చు కావడంతో తన ముందే ర్యాంప్‌లు ఉన్నప్పటికి ఉచిత ఇసుక విధానం ఉన్నప్పటికి ఇసుక అందుబాటులో లేకపోవడంతో కొంత మంది తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొడమంచిలిలో స్టాక్ పాయింట్

ఆచంట నియోజకవర్గంలో ప్రస్తుతం ర్యాంప్‌లు పనిచేయని కారణంగా కొడమం చిలిలో ఇసుక స్టాక్‌పాయింట్ ఏర్పాటు చేశా రు. ఈ స్టాక్ పాయింట్‌కు తీపర్రు నుంచి ఇసుక ఇక్కడకు తీసుకువచ్చి స్టాక్‌పాయిం ట్‌ద్వారా ఇసుక అమ్మకాలు చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ స్టాక్ పాయింట్ నుంచి ఈ నెలాఖరు నుంచి అమ్మకాలు జరుగుతాయని తహ సీల్దార్ తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ర్యాంప్‌లు ప్రారంభిస్తేనే అందరికి ఇసుక అందుబాటులో ఉంటుందని దీనిపై అధికా రులు చర్యలు తీసుకుని ర్యాంప్‌లు ప్రారం భించాలని కోరుతున్నారు.

ఆరు రైళ్లు రద్దు.. 13 రైళ్ల దారి మళ్లింపు

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : ఏలూరు మీదుగా నడిచే రైళ్ళలో ఆరు రైళ్లను రద్దు చేయగా మరో 13 రైళ్లను దారి మళ్ళింపు చేసినట్లుగా విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ అధికారులు ఒక ప్రకట నలో తెలిపారు. రైల్వే పనులు నూజివీడు - వట్లూరు- ఏలూరు మధ్య జరుగుతున్న దృష్ట్యా 8వ తేదీన ఆరు రైళ్ళ రద్దు, 7,8 తేదీలలో మరో 13 దారిమళ్ళింపు చేసినట్లుగా తెలిపారు. దారి మళ్ళించిన రైళ్ళు విజయవాడ, గుడివాడ, నిడద వోలు మీదుగా వెళ్తాయని నూజివీడు, పవర్ పేట, ఏలూరు, భీమడోలు, తాడేపల్లిగూడెం మీదుగా వెళ్ళే ఈరైళ్ళు ఈ స్టేషన్లల్లో రద్దయిన ట్లుగా తెలిపారు.



రద్దయిన రైళ్లు

రైల్‌నెంబర్ 67262 విజయవాడ - రాజమండ్రి, 67261 రాజమండ్రి - విజయవాడ, 67202 విజయవాడ - రాజమండ్రి, 67201 రాజమండ్రి - విజయవాడ, 17258 కాకినాడ పోర్టు- విజయవాడ, 17257 విజయవాడ - కాకినాడ పోర్టు రైళ్లు రద్దయ్యాయి.

దారి మళ్లించిన రైళ్లు

17239 గుంటూరు - విశాఖపట్నం 8వ తేదీ న, 11019 సీఎస్టీ ముంబై - భువనేశ్వర్ 7వ తేదీ, 07221 సికింద్రాబాద్ - సత్రగంచి 8వ తేదీ, 12509 బెంగళూరు - గౌహటి 7వ తేదీ, 12806 లింగంపల్లి - విశాఖపట్టణం 8వ తేదీ, 12842 చెన్నై సెంట్రల్ - షాలిమార్ 8వ తేదీ, 12841 షాలిమార్ - చెన్నై సెంట్రల్ 7వ తేదీ, 18045 షాలిమార్ - హైదరాబాద్ 7వ తేదీ, 17222 కాకినాడ పోర్టు -ఎల్‌టిటి ముంబై 8వ తేదీ, 22807 సత్రగంచి - చెన్నై సెంట్రల్ 7వ తేదీ, 17240 విశాఖపట్టణం - గుంటూరు 8వ తేదీ, 13351 ధన్‌బాద్ - అల్పూజ్ 7వ తేదీ, 12889 టాటా- బెంగళూరు 7వ తేదీ దారి మళ్లించారు.


వెండి వస్తువులు పరిశీలిస్తున్న ఎస్పీ కేపీఎస్ కిశోర్

బంగారం షాపునకు కన్నం వేసి..

గోడను తొలచి.. భారీ సొత్తు అపహరణ

అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు..
రూ.75 లక్షల వెండి, బంగారు ఆభరణాలు స్వాధీనం

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బంగారం షాపునకు కన్నం వేసిన నలుగురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుంచి రూ.75 లక్షల విలువైన వెండి, బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ కేపీఎస్ కిశోర్ చెప్పారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. జనవరి 11వ తేదీ అర్ధరాత్రి ఏలూరు మెయిన్ బజార్‌లోని లోకేశ్వరి జ్యూవెలర్స్ అండ్ బ్యాంకర్స్ బంగారు షాపు గోడకు రంధ్రం చేసి వెండి, బంగారు ఆభరణా లు అపహరించారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. గురువారం తెల్లవారుజామున చొదిమెళ్ళ రోడ్డు పక్కన పొలాల్లో అనుమానాస్పదంగా ఉన్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన కుల్‌దీప్ శర్మ (24), మనోజ్ కుమార్ (35), మహేందర్‌సింగ్ (24), రాజేష్ కుసువాహ(టిటు) (39) అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో వారే ఈ దొంగ తనానికి పాల్పడినట్లు నేరాన్ని అంగీకరించారు. వీరంతా ఏలూరులో ఉంటున్నారు. వీరందరూ గతంలో వివిధ నేరాల్లో జైలు శిక్షలు అనుభవిం చిన సమయంలో పరిచయమై ముఠాగా ఏర్పడి వివి ధ రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడు తున్నారు. రాజేష్ ఏలూరులో బంగారపు వస్తువులు తయారు చేసే షాపులో పనిచేస్తున్నాడు. ఆ ముగ్గురు నేరస్తులతో పరిచ యం ఏర్పడడంతో తరచుగా వారు ఇతని వద్దకు వచ్చి ఉంటు న్నారు. ఈ నేపథ్యంలో 2022లో వీరు ఏలూరు నగరంలో పలు దొంగత నాలకు పాల్పడ్డారు. ఈ ముఠాతోపాటు మరో నేరస్తుడు ఉన్నట్లుగా గుర్తించారు. అతనిని అరెస్టు చేయడానికి చర్యలు చేపట్టారు. నింది తుల నుంచి 469 గ్రాముల బంగారం, 41 కేజీల వెండి వస్తువు లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.75 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు.

లారీని ఢీకొన్న కంటైనర్ ఇద్దరు మృతి

ఉంగుటూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): జా తీయ రహదారిపై ఉంగుటూరు మండలం నాచుగుంట వద్ద గురువారం తెల్లవారుజా మున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందారు. చేబ్రోలు పోలీసుల కథనం ప్రకారం బుధవారం అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో తాడేపల్లిగూడెంలో ఊక లోడు ను దింపి కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు వెళుతుండగా నాచుగుంట వద్ద లారీ బ్రేక్ డౌన్ అయ్యింది. దీంతో లారీని పరిశీలి స్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన కంటైనర్ లారీ ఢీకొంది. దీంతో బ్రేక్ డౌన్ లారీ కింద పరిశీలిస్తున్న డ్రైవర్ దోమతోటి దేవ మందిరం(37), గోగులమూడి విజయబా బు(38) మృతి చెందారు. వీరిది కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామం. మృతులతో పాటు మరో ఇద్దరు జట్టు కూలీలు గాయ పడగా వారిని చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను తాడే పల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. చేబ్రోలు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య

ముదినేపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : తనకు పిల్లలు పుట్టరన్న మనస్తాపంతో ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం ముదినేపల్లి మండలం విశ్వనాద్రిపాలెం గ్రామా నికి చెందిన పి.దయాసాగర్‌కు నూజివీడుకు చెందిన సింధూర (20)కు ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. భార్య భర్తలు అన్యోన్యం గానే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 3న గుడివాడలోని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళి గర్భ సంచి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఆ సమ యంలో సింధూరకు గర్భసంచిలో నీటి బుడ గలు ఉన్న కారణంగా సంతానం కలిగే అవ కాశం లేదని వైద్యుడు తెలిపారు. అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్న సింధూర గురు వారం విశ్వనాద్రిపాలెంలోని తమ ఇంట్లో ఎవ రూ లేనిసమయంలో చీరతో మెడకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఏఎస్ఐ పద్మజ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


తవ్వకాలు జరిపిన ప్రాంతం (ఇన్‌సెట్‌లో) భూ యజమాని బాబురావు

మైనింగ్ వివాదం

ప్రభుత్వ అనుమతులు లేకుండానే తవ్వకాలు
లీజు ఒకరిది.. తవ్వుకొనేది మరొకరు

దెందులూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మట్టి తవ్వకాలు పెద్ద వివాదంగా మారింది. దెందులూరు మండలం చల్లచింతలపూడి గ్రామ ంలో దాసరి బాబురావుకు చెందిన 9 ఎకరాల 57 సెంట్ల భూమి పై గ్రావెల్ మట్టి క్వారీ వివాదం జరుగుతున్నది. 2005వ సంవత్సరంలో తాను కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 12/2, 14/4లో ఉన్న 9 ఎకరాల 57 సెంట్ల భూమిని 2024 ఆగస్టు నెలలో అదే గ్రామానికి చెందిన నాగనబోయిన సత్యనారాయణకు ఎకరానికి రూ.13 లక్షలు చొప్పున లీజుకు తీసుకున్నాడని, కాని ప్రభుత్వం నుంచి గాని మైనింగ్ శాఖ నుంచి గాని అనుమతులు తీసుకోకుండానే మట్టి ని తరలించారని భూ యజమాని దాసరి బాబు రావు ఆరోపించారు. దీంతో పాటు తాను మైని ంగ్ అనుమతి తీసుకుని మట్టిని తరలించు కోవాలని, కేవలం 7 అడుగులు మాత్రమే క్వారీ లోతు తవ్వాలని కోరినట్టు తెలిపారు. మట్టి తవ్వకాలు వద్ద ఉన్న పుసులూరి బోస్‌కు ఈ విషయం చెప్పినా మాట వినడం లేదని, జన వరి 18వ తేదీన మరోమారు బోస్‌ను ప్రశ్నించ డం జరిగిందని తెలిపారు. దీంతో వివాదం చెలరేగిందన్నారు. దెందులూరు పోలీసులు ఇరువర్గాలను మాట్లాడుకోమని చెప్పారన్నారు, ఫిబ్రవరి 3వ తేదీన వెళ్లి చూడగానే చాలా లోతుగా తవ్వుతున్నారని, లారీలను అడ్డుకోవ డంతో బోస్ తనపై దాడి చేశాడని దెందు లూరు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని ఆరోపిస్తూ క్వారీ వద్ద దాసరి బాబురావు నిరసన తెలిపాడు.

లీజు దారుడిని వివరణ కోరగా..

తాను దాసరి బాబురావు అనే రైతు నుంచి సంవత్సరానికి రూ.12 లక్షలు చొప్పుల 9 ఎకరాల 57 సెంట్లు లీజుకు తీసుకుని డబ్బులు చెల్లించానని లీజుదారుడు సత్యనారాయణ తెలి పారు. కాని ఇప్పటి వరకు ఆ పొలంలోకి దిగలేదని మట్టిని తరలించలేదని డబ్బులు చూసుకుని మైనింగ్ శాఖ అనుమతి తీసుకుం దామని డబ్బులు లేకపోవడం వలన అనుమతి ఇంకా తీసుకోలేదని లీజు దారుడు వివరణ ఇచ్చాడు. కాని తనకు లీజుకు ఇచ్చిన దాసరి బాబురావు సొంత మేనల్లుడు పుసులురి బోస్‌తో కలిసి తనకు లీజుకు ఇచ్చిన భూమిలో మట్టిని తరలిస్తున్నారని వారే ఒకరిపై ఒకరు పోలీసు లకు ఫిర్యాదు చేసుకున్నారని పెద్ద వివాదం చేశారని తెలిపారు.

క్రైమ్ కార్నర్

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : అప్పులబాధ భరించలేక ఒక ఆటో డ్రైవర్ తన భార్య కుమారుడిని అత్త ఇంటికి పంపించి ఆపై ఇంట్లో ఒంటరిగా ఉండి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరులోని ఇజ్రాయిల్ పేటకు చెందిన మిండాల హను మ (25)కు భార్య మేరీ, ఒక కుమారుడు ఉన్నారు. హనుమ ఆటో డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. కుటుంబ అవసరాల కోసం లక్ష రూపాయల వరకు అప్పు చేశాడు. ఆటో కిరాయిలు సరిగా లేకపోవడంతో మద్యానికి బానిస అయిపోయాడు. అప్పులు తీర్చే మార్గం కానరాక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాడు. దీంతో అతని భార్య కుమారుడిని ఏలూరులోని భరత్ సింగ్ సెంటర్‌లో ఉన్న తన అత్తింటి వద్ద ఈనెల 5వ తేదీ రాత్రి దించి వచ్చాడు. ఒంటరిగా ఉన్న అతను 6వ తేదీ ఉదయానికల్లా ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం ఏలూ రు టూటౌన్ పోలీసులకు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఆస్తి వివాదం

అన్న చేతిలో తమ్ముడి హత్య

కాళ్ళ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): స్థలం వివాదంలో తమ్ముడుని అన్న హతమార్చిన సంఘటనపై కాళ్ళ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం పెద అమిరం గ్రామానికి చెందిన ఇలవల రమేష్ (29) భార్య వ రలక్ష్మి తన భర్తతో మనస్పర్థలు కారణంగా సుమారు 3 సంవత్సరాల నుంచి పిల్లలతో క లిసి పుట్టింటి వద్ద ఉంటున్నది. రమేష్ తన అన్నయ్య సత్యనారాయణకి వారి తల్లికి చెందిన ఒక సెంటు స్థలం విషయంలో ఇద్ద రూ గొడవలు పడుతూ ఉండేవారు. ఈ త రుణంలో 2023లో ఇద్దరూ ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కోర్టులో రాజీపడ్డారు. అయినా అప్పటి నుంచి స్థలం కోసం గొడవ పడుతూ ఉండేవారు. రమేష్ తన అన్న సత్యనారాయణతో గొడవపడినప్పుడల్లా చంపేస్తానని బెదిరించేవాడన్నారు. ఈ నేప థ్యంలో బుధవారం రాత్రి రమేష్ తన అన్న ఇంటికి వెళ్ళి గొడవ పడుతున్న సమయంలో సత్యనారాయణ తన తమ్ముడు రమేష్‌పై కర్రతో తలపై కొట్టడంతో తీవ్ర గాయమైంది. చుట్టుపక్కల వారు రమేష్‌ని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరాత్రి మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య వరలక్ష్మి ఇ చ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముగ్గురికి స్టేషన్ బెయిల్

ఆకివీడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఆక్రమణదారులకు మద్దతుగా వచ్చిన సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్ అనుచరులు ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇచ్చి కారు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ హనుమంతు నాగ రాజు తెలిపారు. మాజీ సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్, అంబేడ్కర్ చిత్రాలతో పాటు పోలీస్ బోర్డు పెట్టుకొని ఉన్న కారులో రాజమండ్రికి చెందిన దొడ్డా నాగరాజు, బట్టు తిలక్, బండి మధు ముగ్గురు బుధవారం వచ్చి ఆక్రమణ దారులకు మద్దతుతో స్థానిక నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ధర్నా, రాజకీయం చేయడంతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరి గిందన్నారు. కారు స్వాధీనం చేసుకొని గురువారం స్టేషన్ బెయిల్ ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఆక్రమణదారులు నగర పంచాయతీ అధికారులను అడ్డుకున్నారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.


ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేస్తున్న దిడ్ల రాఘవులు, కాట్రు నాగబాబు

రెండు నామినేషన్లు దాఖలు

ఏలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నిక లకు గురువారం మరో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. అంబేడ్కర్ కోనసీ మ జిల్లాకు చెందిన దిడ్ల రాఘవులు (పీడీఎఫ్ బలపర్చిన), కాకినా డకు చెందిన కాట్రు నాగబాబు ఒక్కొక్కరు ఒక సెట్ నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్ని కల అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వికి సమర్పించారు. దీంతో నామినేషన్ల సంఖ్య ఐదుకు చేరింది. అభ్యర్థులతో కలెక్టర్ ప్రమాణం చేయించారు. తొలుత రాఘవులు నగరంలో ర్యాలీ నిర్వహించారు.

8, 9ల్లో నామినేషన్ల స్వీకరణ ఉండదు

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 8, 9 తేదీలు సెలవు దినాలైనందున నామినేషన్ల స్వీకరణ ఉండదని ఏలూరు జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి తెలిపారు. 8న శనివారం(రెండో శనివారం), 9న ఆదివారం సెలవు అని అభ్యర్థులు గ మనించాలన్నారు. 10వ తేదీతో నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు : కలెక్టర్

తూర్పు-పశ్చిమ గోదావరిజిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నోడల్ అధికారులు, ఇతర అధికారులతో ఎన్ని కల నిర్వహణపై ఆమె గురువారం సమీక్షిం చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రవర్తనా నియమా వళి ఖచ్చితంగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో నిష్ణాతులైన వారితో ఈ నెల 12వ తేదీ, 22వ తేదీల్లో శిక్షణ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్, ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మార్చి 3న నిర్వహించే కౌంటింగ్‌కు సూపర్‌వైజర్లు, సిబ్బందితో ఓట్ల లెక్కింపునకు నియామకాలు పూర్తి చేసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి ధాత్రిరెడ్డి, డీఆర్‌వో వి.విశ్వేశ్వరరావు, డిప్యూటీ సీఈవో కె సుబ్బారావు పాల్గొన్నారు.

తెలికిచర్లలో గంజాయి కలకలం!

తాడేపల్లిగూడెం పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు
భారీ ఎత్తున గంజాయి స్వాధీనం

నల్లజర్ల, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండ లంలోని తెలికిచర్లలో గంజాయ్ కలకలం రే పింది. తాడేపల్లిగూడెం పోలీసులు ముగ్గురు యువకుల ఇళ్లల్లో సోదాలు చేసి భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని వెంటబెట్టుకుని తీసుకెళ్లారు. వివరాలిలా ఉన్నాయి. తాడేపల్లిగూడెంలో గంజాయి ముఠా దొరికిపోవడంతో వారిని పోలీసులు విచారిం చగా ములాలు నల్లజర్ల మండలం తెలికిచర్ల వేదికగా మారింది. గతంలో ఓ కళాశాల విద్యా ర్థులు వెంకటరామన్నగూడెం అటవీ ప్రాం తంలో గంజాయి కాలుస్తూ పోలీసులకు దొరికి పోయారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం ముఠా పూర్తి సమాచారం ఇవ్వడంతో గురువారం తెల్ల వారుజామున గ్రామానికి చెందిన కంకిపాటి నాగరాజు, కుంచే శ్రీహరి, గుండుబోగుల మురళీ ఇళ్లలో సోదాలు చేసి ఇంట్లో ఉన్న గంజాయిను స్వాధీనం చేసుకుని ముగ్గురినీ వెంట తీసుకెళ్లారు. ముగ్గురు యువకులు జన సేక పార్టీకి చెందిన వారు కావడం గమనార్హం.

చిన్నారులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆర్థిక సాయం

ఏలూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):జంగారెడ్డిగూడెంలో చిత్రహింసలకు గురైన బాధిత చిన్నారులపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. జంగారెడ్డిగూడెం ఘటన తనను చాలా కలచి వేసిందని, ఆ బిడ్డలకు తన వంతు సాయంగా అధికారులు ఏర్పాటు చేసిన బ్యాంకు ఖాతాకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పంపినట్టు చంద్ర మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదారవాదులంతా తమవంతుసాయం చేసి ఆ చిన్నారులకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దెందులూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కేర్ హోమి యోపతి వైద్యులు డాక్టర్ అజయ్‌బాబు అన్నారు. గురువారం పెదవేగి మండలం విజయరాయిలో సహకార సంఘం బ్యాంకు ఆవరణలో టీడీపీ మండలాధ్య క్షుడు బొప్పన సుధాకర్ ఆధ్వర్యంలో కేర్ వైద్య బృందం పర్యవేక్షణలో హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించి 200 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ దివ్య అశ్విని, హాస్పటల్ మేనేజర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

గాజులవారి పేటలో 40 లీటర్ల సారా స్వాధీనం

చింతలపూడి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గాజులవారిపేటలో అధికారులు దాడులు చేసి 40 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో కె.వెంకన్న అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపారు. పలగాని రాటాలు అనే మహిళ తరచూ సారా ఇక్రయిస్తున్నందున తహసీల్దార్ ఎదుట హాజరుపర్చగా ఐదు వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. పాత సారా కేసులో రాటాలు, జక్కుల లక్ష్మి ఇరువురిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్టు చెప్పారు.

10న నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 10న ఆల్బెండజోల్ మాత్రలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పంపిణీ చేయనుంది. దీనికి సంబంధించిన ప్రచార వీడియోలు, కరపత్రాలను ఏలూరులో గురువారం డీఎంహెచ్‌వో మాలిని, ఆర్‌బీఎస్‌కే డీపీవో నరేంద్రకృష్ణ విడుదల చేశారు. 10వ తేదీన మాత్రలు వేసుకోకపోతే 17న మాప్‌అప్ డేగా పరిగణించి మాత్రలు అందజేస్తామని డీఎంహెచ్‌వో తెలిపారు. విద్యా శాఖ, అంగన్‌వాడీ కేంద్రాలను సమన్వయంచేసుకుని ఈకార్యక్రమాన్ని జిల్లాలో నూరుశాతం విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్, డాక్టర్ భార్గవి, ఆర్‌బీఎస్‌కే డీపీఎం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలకు సంచార వాహనం

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : హెచ్‌ఐవీ/ఎయిడ్స్ నివారణలో భాగంగా ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి(ఏపీ సాక్స్) జిల్లాకు పంపిన సంచార పరీక్ష కేంద్రం వాహనాన్ని గురువారం ఏలూరులో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ నియంత్రణాధికారి డాక్టర్ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో శని, ఆదివారాలు మినహా 20 రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో మొబైల్ వాహనం అందుబాటులో ఉంటుందని రోగ నిర్ధారణ పరీక్షల ఫలితాన్ని వెంటనే తెలియజేస్తారని వివరించారు. అలాగే హెచ్‌ఐవీ/ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీసాక్స్ జిల్లా కార్యాలయ ప్రాజెక్టు మేనేజర్లు శిరీష, శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలి

పెదపాడు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):రహదారి భద్రతా నియమాలు పాటిస్తేనే జీవితానికి రక్షణ ఉంటుందని పెదపాడు హైస్కూల్ హెచ్.ఎం. పి.వెంకటేశ్వరరావు తెలిపారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు రహదారి భద్రతపై గురువారం అవగాహన కల్పించారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు ప్రజ్ఞ, కల్యాణీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, అది సురక్షిత ప్రయాణానికి దోహదం చేస్తుందని అన్నారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే ఆ సమాచారాన్ని 108కి తెలియజేయాలని కోరారు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిన వైసీపీ : చంటి

ఏలూరు టూటౌన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశ్రీ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే బడేటి చంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన గురువారం మాట్లాడుతూ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకుండా నాటి ప్రభుత్వం ఎగనామం పెట్టిందన్నారు. వైసీపీ చెల్లించని పెండింగు బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించి పేదల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వైద్యం పొందిన వారికి ఏలూరు నియోజకవర్గంలో గత ఆరునెలల్లో రూ.4 కోట్లు చెల్లించామన్నారు. అనంతరం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డితో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. కార్యక్రమంలో చోడే వెంకటరత్నం, పెద్దిబోయిన శివప్రసాద్, రెడ్డి నాగరాజు, చల్లా వెంకటసత్య వర ప్రసాదరావు, వందనాల శ్రీనివాస్, బెల్లంకొండ కిషోర్, పూజారి నిరంజన్ పాల్గొన్నారు.

'పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా'

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): పట్టభద్రులు తమ ఓటు తనకు వేసి గెలిపించాలని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి హసన్ షరీఫ్ అన్నారు. ఆయన గురువారం నగరంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుధాకర్, రమేష్, మధుజయరామ్, ఏలూరు ఇన్‌చార్జ్ ఎం.డి. ఇస్మాయేల్ షరీఫ్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి : మధుకర్‌జీ

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి బీజేపీని క్షేత్ర స్థాయిలో పటిష్టం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్‌జీ అన్నారు. గురువారం ఏలూరులో జిల్లా అధ్యక్షుడు సిహెచ్ విక్రమ్ కిషోర్ అధ్యక్షతన పదాధికారుల నియామక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీ అని అన్నారు. ఈ సమావేశంలో కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, నిర్మలా కిషోర్, కృష్ణ ప్రసాద్, శరణాల మాలతిరాణి నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోక్సో కోర్టు స్పెషల్ పీపీగా అమర్ శ్రీనివాస్



ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : ఏలూరులోని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఏలూరుకు చెందిన న్యాయవాది వాసర్ల అమర్ శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరుకు చెందిన న్యాయవాది వాసర్ల అమర్ శ్రీనివాస్ 1993లో ఏలూరు బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా నమోదు చేయించుకుని ప్రాక్టీసు ప్రారంభించారు. 2014 నుంచి 2017 వరకు ఏలూరు బార్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ఏలూరులో ఉన్న పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. స్పెషల్ పీపీగా నియమించబడిన వాసర్ల అమర్ శ్రీనివాస్‌ను పలువురు ప్రశంసించారు.

చెరువు స్థలంలో పంట వేయడం తప్పు నాదే : రాము



దెందులూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : అపోహలతోనే ఎమ్మెల్యే చింత మనేనిపై అసత్య ఆరోపణలు చేశానని, చెరువులో పంట వేయడం తప్పు తమదేనంటూ జనసేన పార్టీ నూజివీడు మండలాధ్యక్షుడు యర్రంశెట్టి రాము పేర్కొన్నారు. పేదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో తాను వ్యక్తిగతంగా లీజుకు తీసుకున్న పొలం విషయమై చేసిన వ్యాఖ్యలను కొంతమంది తప్పుదారి పట్టించారంటూ పేర్కొన్నారు. కూటమి నాయకుల మధ్య విభేదాలు సృష్టించేలా కొంత మంది చేస్తున్న వ్యాఖ్యలను ఎవ్వరూ నమ్మవద్దని రాము వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యే చింతమనే ప్రభాకర్‌కు కూడా క్షమాపణలు చెప్పానని ఒక సోదరుడిలా తనను ఆదరించారని ఆనందం వ్యక్త చేశారు. కొంత మంది వైసీపీ నాయకుల ఉచ్చులో పడి కూటమి నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కూటమి నాయకులు వైసీపీ ఉచ్చులో పడకుండా ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూస్తూ కూటమికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు.

ఆగిన బతుకు చక్రం

రోడ్డున పడ్డ క్లాప్ డ్రైవర్ల కుటుంబాలు - న్యాయం కావాలంటూ ఫ్లెక్సీలు చేతపట్టి నిరసన



ధర్నా నిర్వహిస్తున్న డ్రైవర్లు

ఏలూరు టూటౌన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):క్లాప్ ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. 60 మంది ఉద్యోగులకు చెందిన కుటుంబాలు రోడ్డునపడ్డాయి. దీంతో ఆ కార్మిక కుటుంబాలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయాయి. చేసేది లేక పొట్ట చేతపట్టుకుని న్యాయం చేయాలంటూ ఉద్యోగులు నిరసన బాట పట్టారు. వైసీపీ ప్రభుత్వం 2020లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పేరుతో మున్సిపాల్టీలు నగరాల్లో చెత్తను తరలించడానికి క్లాప్ ఆటోలను ప్రవేశ పెట్టారు. ఏజెన్సీల ద్వారా 60 మంది డ్రైవర్లను నియమించారు. అప్పట్లో నగర పాలక సంస్థ అధికారులకు కానీ, పాలక మండళ్లకు కానీ కనీస సమాచారం లేకుండా ఆగమేఘాల మీద 60ఆటోలను పంపించారు. ఈ ఆటో లకు ఒక్కోదానికి ప్రతి నెలా 52 వేలు నగరపాలక సంస్థ చెల్లించాలని భారం మోపారు. ప్రతి నెలా 60 ఆటోలకు రూ.31 లక్షల 20 వేలను చెల్లించాల్సి వచ్చేది. దీంతో కమిషనర్లు తలల పట్టుకున్నారు. ప్రజల నుంచి వసూలు చేసే ఆస్తిపన్నులు, ఇతర పన్నులన్నీ ఈఎంఐలు కట్టడానికే సరిపోయేవి. నగరంలో అభివృద్ధి పనులు చేయడానికి సరిగా డబ్బులుండేవి కావు. దీంతో ఈఎంఐలు కట్టడం భారంగా మారింది. ఏజెన్సీలకు చెల్లింపులు ఆపేశారు. 60మంది డ్రైవర్ల ఉద్యోగాలు ఊడిపోయాయి. వారంతా రోడ్డునపడ్డారు. ఏం చేయాలో తెలియక రోడ్లెక్కి నిరసనలు చేస్తున్నారు.

లంచాలు తీసుకుని పోస్టింగులిచ్చారు



మునిసిపాల్టీల్లో డ్రైవర్ పోస్టులు ఇస్తామని వైసీపీ నాయకులు, ఒక్కొక్కరి నుంచి రూ.50 వేల నుంచి లక్ష వసూలు చేశారు. ఏజెన్సీ ద్వారా పోస్టింగులు ఇప్పిం చారు. భవిష్యత్తులో పర్మినెంట్ చేయిస్తామని హామీలిచ్చారు. కేవలం రూ.12 వేలకు ఉద్యోగాలు చేస్తున్నాం. ఈలోపే ఉన్న ఉద్యోగాలు పీకేశారు.

సీహెచ్ హరీష్, క్లాప్ డ్రైవర్

కుటుంబాలు రోడ్డున పడ్డాయి



ఉద్యోగాలు పీకేయడంతో మా కుటుం బాలు రోడ్డున పడ్డాయి. ఇప్పటికే కొన్ని నెలల నుంచి ఏజెన్సీ జీతాలు కూడా చెల్లించడం లేదు. అప్పులు చేసి లంచాలు ఇచ్చాం. అప్పులు తీరక, కుటుంబం నడవక ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పుడు మేము ఏం చేయాలో పాలుపోవడం లేదు. ఈ ప్రభుత్వమే ఆదుకోవాలి.

- గణేష్, క్లాప్ ఆటో డ్రైవర్

నగర పాలక సంస్థకు సంబంధం లేదు



క్లాప్ ఆటోలకు, ఆటో డ్రైవర్లకు నగరపాలక సంస్థకు ఎటువంటి సంబంధం లేదు. గత ప్రభుత్వం ఏజెన్సీల ద్వారా వీటిని నడిపింది. ప్రభుత్వం చెత్తపన్ను రద్దు చేయడంతో ఈఎంఐలు కట్టడం కష్టమవుతోంది. దీంతో ఏజెన్సీలు వారంతటికి వారే ఆకస్మాత్తుగా ఆటోలను ఆపివేశారు. డ్రైవర్లను ఏజెన్సీ నియమించింది. వారి సంగతి ఏజెన్సీ చూసుకోవాల్సిందే. నగర పాలక సంస్థకు డ్రైవర్లకు ఎటువంటి సంబంధం లేదు.

- భానుప్రతాప్, నగర కమిషనర్

దొంగల ముఠా ఆట కట్టించిన సీఐ సుభాష్



సీఐ సుభాష్‌ను అభినందిస్తున్న ఎస్పీ కిశోర్

నిడమర్రు, జనవరి 6(ఆంధ్రజ్యోతి):అత్యంత చాకచక్యంతో వ్యవహరించి అంతరాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించిన నిడమర్రు సి.ఐ. సుభాష్‌ను ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ ప్రత్యేకంగా అభినందించారు. నగల దుకాణాల్లో బంగారు, వెండి వస్తువులను కొల్లగొట్టిన అంతరాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకుని వారి నుంచి సొత్తు రికవరీ చేసిన నిడమర్రు సి.ఐ. ఎం.వి.సుభాష్ నేతృత్వంలోని పోలీసుల బృందాన్ని ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రం అందజేసినట్టు సీఐ సుభాష్ తెలిపారు. లోకేశ్వరి జ్యూయలరీలో జరిగిన చోరీ కేసులో గురువారం నలుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి సొత్తును రికవరీ చేశారు. మరో పది కేసుల్లో 72 లక్షల 94 వేల రూపాయల విలువైన సొత్తు రికవరీ చేయడంతో ఎస్పీ ప్రతాప్ కిశోర్ ప్రత్యేకంగా అభినందించారు.. బృందంలో ఏలూరు ఎస్ఐ సత్యనారాయణ, సీఐ ఆదిప్రసాద్, రాజశేఖర్, ఎస్.ఐలు మదీనా భాషా, సూర్య భగవాన్, పి.సిలు మోహన్ కృష్ణ, నాగార్జునలను ఎస్పీ అభినందించారు.

విద్యార్థుల్లో ప్రేరణకు క్షేత్రస్థాయి పర్యటనలు అవసరం : ఐటీడీఏ పీవో



విద్యార్థులతో మాట్లాడుతున్న పంకజ్ కుమార్

బుట్టాయగూడెం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో ప్రేరణ కలిగించడానికి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని కె.ఆర్.పురం ఐటీడీఏ పీవో, ఆర్‌అండ్ ఆర్ ఆఫీసర్ కె.రాములు నాయక్ అన్నారు. గురువారం కె.ఆర్.పురంలో ఏలూరు సమగ్ర శిక్ష ఏపీడీ పంకజ్ కుమార్ ఐటీడీఏ విద్యా శాఖాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సైన్సు, కల్చరల్స్ ఫెస్టివల్స్ ఆటల పోటీలను పాఠశాలల్లో నిర్వహించాలని, వేసవిలో బాలికల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ నెల 11,12 తేదీల్లో జరగాల్సిన రాష్ట్ర స్థాయి వర్క్ షాపులను రాష్ట్ర అధికారి దృష్టికి తీసుకెళ్ళి అనుమతులు తీసుకుంటామని ఏపీడీ హామీ ఇచ్చారు. రాజానగరం ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి మెను పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో జి.రామ్మోహనరావు, ఎంఈవో కె.శిరమయ్య హెచ్‌ఎం ఉన్నారు.



టూరిజం కమిషనర్ ఆమ్రపాలి, విదేశీ ప్రతినిధులతో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

పర్యాటకాభివృద్ధికి సహకరించాలి

టూరిజం కమిషనర్‌కు ఎమ్మెల్యే సొంగా వినతి

చింతలపూడి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):చింతలపూడి నియోజకవర్గంలో పర్యాటక రంగ అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ మంగళగిరిలోని టూరిజం కమిషనర్ ఆమ్రపాలిని కలిసి నివేదించారు. నియోజకవర్గంలో ఉన్న పర్యాటక స్థలాల గురించి వివరించారు. గుంటుపల్లి వద్ద బౌద్ధ ఆరామాలు అభివృద్ధి, పర్యాటకులు వచ్చేలా సౌకర్యాలు కల్పించాలన్నారు. తమ్మిలేరు రిజర్వాయరులో బోటు షికారు, పరిసరాల అభివృద్ధిపై వివరించారు. జంగారెడ్డిగూడెం ఎర్రకాలువ జలాశయంలో ఇప్పటికే ఉన్న టూరిజం సౌకర్యాలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. వీటిపై ఆమె సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని రోషన్ కుమార్‌కు హామీ ఇచ్చారు. అనంతరం పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజును కలిసి యూకే లండన్ నుంచి వచ్చిన ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో పెట్టుబడులు లక్ష్యంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ప్రతినిధులతో కలిసి పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. దీనికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును కార్యదర్శి యువరాజుకు అందజేశారు.

పొరపాట్లకు తావు లేకుండా రీ సర్వే : జేసీ



సర్వే తీరును పరిశీలిస్తున్న జేసీ ధాత్రిరెడ్డి

పెదవేగి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : సమస్యలకు తావులేని రీతిలో రీసర్వే చేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి తెలిపారు. పెదవేగి మండలం కవ్వగుంటలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని జేసీ ధాత్రి రెడ్డి గురువారం పరిశీలించారు. కవ్వగుంటలో 1100 ఎకరాల విస్తీర్ణం ఉందని, గ్రామం యూనిట్‌గా 250 ఎకరాలు విస్తీర్ణంతో ఆరు బ్లాక్‌లుగా విభజించామని, ఒక్కో బ్లాక్ ఒక బృందాన్ని ఏర్పాటు చేసి రీ సర్వే పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. తమ భూమి హక్కులు మారకుండా దగ్గరుండి చూసుకోవాలని, ఏమైనా సమస్యలుంటే అప్పీలు చేసుకోనే అవకాశం ఉందని జేసీ తెలిపారు. రీ సర్వే ద్వారా రైతులకు తమ భూమి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్వే అండ్ రికార్ప్ ఏడీ ఎండీ అన్సారి, డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ సర్వే రమణారావు, తహసీల్దారు భ్రమరాంబ, రీ సర్వే డీటీ రామారావు, మండల సర్వేయరు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

టి.నరసాపురం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) ఏలూరు జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సచివాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్ టి.సాయిబాబాకు ఇళ్ళస్థలాల మంజూరు కోరుతూ గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా పేదలందరికీ స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీ అమలు చేయకుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి పేదలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : మోటార్ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.శేఖర్ అన్నారు.ఏలూరులోని పలు ప్రాంతాల్లో రవాణా శాఖాధికారులు గురువారం వాహన తనిఖీలు నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ మోటార్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు, విద్యార్థులకు, ఆటో డ్రైవర్లు, తేలికపాటి, భారీ వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. హెల్మెట్ ధరించకుండా, డ్రైవింగ్ లైసెన్సు లేని ఆ విధంగా త్రి బుల్ రైడింగ్ చేస్తున్న వారిపై 72 కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఎండి జమీర్ కల్యాణి, పి.నరేంద్రబాబు, డి.ప్రజ్ఞ, బద్దు, ఎన్.నెహ్రూ పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో గొలుసు అపహరణ

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : గుడికి వెళ్లడానికి ఇంటి నుంచి బయటకు వచ్చిన కొద్ది దూరంలోనే ఓ వృద్ధురాలి మెడలోని ఆరు కాసుల బంగారు గొలుసును గుర్తు తెలియని తెంపుకు పోయాడు. దీంతో బాధితురాలు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏలూరు పడమర వీధి పాత గంగానమ్మ వీధిలో నివాసం ఉంటున్న పింగళి వీరమ్మ(62) గురువారం ఉదయం గుడికి వెళ్తుండగా ఓ యువకుడు మోటార్ సైకిల్‌పై వచ్చి మెడలోని గొలుసును తెంపుకుని పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి యువకుడి కోసం గాలిస్తున్నారు.

చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలి

ఏలూరు టూటౌన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో గురువారం ఏపీబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెమినార్‌లో రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యతో కలిసి మహేష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మహేష్ కుమార్ మాట్లాడుతూ తాను బీసీ సామాజిక వర్గంలో పుట్టడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిస్తే ఆర్థికంగా మరింత ఎదుగుతారని అన్నారు.

గద్దే ఆచారి చిరస్మరణీయులు

చింతలపూడి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : చింతలపూడి మండలం యండపల్లిలో గద్దే ఆచారి వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పాల్గొన్నారు.వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ గద్దే ఆచారి కమ్యూనిస్టు పార్టీ నియమాలకు కట్టుబడి పని చేసిన వ్యక్తి అని, 1964నుంచి 1995 వరకు 31 ఏళ్ల పాటు యండపల్లి సర్పంచ్‌గా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.గురవయ్య, టి.బాబు, సోమశేఖర్, బి.వజ్రం, అంజమ్మ, జానీ పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి ఉత్సవాలు

ఉంగుటూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కైకరం-అక్కుపల్లి గోకవరం గ్రామాల మధ్య ఉన్న శ్రీసూర్య నారాయణస్వామి ఆలయంలో రథ సప్తమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నేటి నుంచి మన్నాచర్చిలో ప్రార్థనలు

ఏలూరు టూటౌన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మన్నా చర్చ్ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో ప్రార్థన పండుగలు కలెక్టరేట్ వద్ద ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు పాస్టర్ ఎం.జ్యోతిరాజు తెలిపారు. మన్నా చర్చ్‌లో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరాజు మాట్లాడుతూ చెన్నై నుంచి అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ పాల్ దినకరన్, సిస్టర్ యువాంజలిన్ దినకరన్, బ్రదర్ శామ్యూల్, సిస్టర్ స్టెల్లా, బ్రదర్ డానియేలు ఉపదేశం చేస్తారని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం 6గంటలకు ప్రార్థన పండుగలు ప్రారంభమవుతాయన్నారు.

ఆదివాసీ చట్టాలను సవరించొద్దు

బుట్టాయగూడెం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : 1/70 చట్టం ఆదివాసీల రాజ్యాంగ హక్కు అని ఈ చట్టాన్ని సవరించాలని చూస్తే సహించేదిలేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రం బుట్టాయగూడెంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి చట్ట సవరణపై స్పీకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ పారిశ్రామిక అభివృద్ధికి, పర్యాటక రంగం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉందని రాష్ట్ర శాసనసభా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అనడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా కృష్ణంరాజు, జి.అప్పన్న, తెల్లం లక్ష్మణరావు పాల్గొన్నారు.

విద్యపై దృష్టిపెట్టండి

ఉంగుటూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):ఒత్తిడి లేకుండా సులభంగా విద్యను అభ్యసించే విధానాలతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని జిల్లా యువజన అధికారి దూలం కిశోర్ అన్నారు.గురువారం మండలంలోని కైకరం హైస్కూల్లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన తరగతులు నిర్వహించారు. నేటి యువత సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుళ్ల ప్రసాదరావు, సి.హెచ్.శ్రీనివాస కుమార్, కునాతి జాన్,జి.పోసియ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎండీతో జోనల్ చైర్మన్ భేటీ

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : విజయవాడలో ఆర్టీసీ సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అధ్యక్షతన గురువారం ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావును కలిశారు. వీరిలో విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, విజయనగరం జోనల్ చైర్మన్ దొన్నుదొర, నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌ను సచివాలయంలో కలిసినట్లు రెడ్డిఅప్పలనాయుడు తెలిపారు.



ప్రత్యేకాలంకరణలో అమ్మ వారు

అచ్చమ్మ పేరంటాలమ్మకు విశేష అలంకరణ

దెందులూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): గాలాయగూడెం గ్రామ దేవత అచ్చమ్మ పేరంటాలమ్మతల్లి 68వ వార్షికోత్సవం ఉత్సవాల మూడో రోజు సందర్భంగా వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు తిప్పాభట్ల సత్యనారాయణ అలియస్ సతీష్ శర్మ ఆధ్వర్యంలో 16 రకాల పూలతో విశేష అలంకణ నిర్వహించారు. అచ్చమ్మ పేరంటాలమ్మను భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

వరకట్న వేధింపులపై కేసు

భీమడోలు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): అంబర్‌పేటకు చెందిన వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు వరకట్న వేధింపులపై కేసు నమోదు చేసినట్టు భీమడోలు పోలీసులు తెలిపారు. సుస్మిత అనే మహిళ ద్వారకా తిరుమల మండలం దొరసానిపాడుకు చెందిన నక్కాబత్తు నరేష్‌ను ఐదేళ్ల క్రితం వివాహం చేసుకోగా వారికి ఇద్దరు పిల్లలు కలిగారు.. తన భర్త అక్రమ సంబంధాలు, చెడు వ్యసనాలకు బానిసై తనను శారీరకంగా, మానసికంగా కట్నం కోసం వేధిస్తున్నారని, అత్తమామలు భర్తకు సహకరిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కోసం ప్రచారం

బుట్టాయగూడెం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలంటూ గురువారం ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్సీ పరిశీలకుడు పుచ్చ విజయకుమార్ పట్టభద్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులను కలిసి విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు బూసరాజు పల్లి క్యాంపు కార్యాలయంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురించి కూటమి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పోలవరం నియోజకవర్గంలో 4 వేల ఓట్లు ఉన్నాయని 90 శాతం ఓట్లు కూటమికి వచ్చేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనపర్తి వెంకట నారాయణ, మొగపర్తి సోంబాబు, గద్దె అబ్బులు, ఆలపాటి ఫణికిషోర్, పుసులూరి అచ్యుతరావు, మనెల్లి బాలు, బొబ్బర ఎలీషా, తెల్లం వెంకటేశ్వరావు, పూనెం బోడయ్య తదితరులు పాల్గొన్నారు.

పెదవేగి పోలీసు స్టేషన్‌కు నూతన భవనం : ఎస్పీ

పెదవేగి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి):ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ గురువారం రాత్రి పెదవేగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఎస్పీ వెంట నూజివీడు డీఎస్పీ ప్రసాద్, పెదవేగి సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

45 రోజుల యోగా సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

ఉంగుటూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : మండలంలోని నారాయణపురం శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 45 రోజుల యోగా సర్టిఫికెట్ కోర్సును గురువారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ టి.కె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ యోగాసనాల ద్వారా అనేక శారీరక రుగ్మతలను తొలగించ వచ్చన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సహజ యోగా ఏపీ. రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రామకృష్ణ మాట్లాడుతూ పురాతన కాలం నుంచి యోగులు యోగ సాధన ద్వారా నూరేళ్ల పాటు మహనీయులుగా ఉన్నారన్నారు. ఈ కోర్సుకు 30 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డా.కొండా రవి,విజయలక్ష్మి, ఎం.సుకుమార్ పాల్గొన్నారు.



లింగపాలెంలో కురుస్తున్న మంచు

మంచు పరదా..

లింగపాలెం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండలంలో గురువారం ఉదయం 9 గంటలైనా మంచు పరదా తొలగలేదు. రోడ్లపై ఎదురుగా వస్తున్న వాహనాలు సైతం కనిపించక లైట్లు వేసుకుని పయనించాల్సి వచ్చింది.. వ్యవసాయ కూలీలు మంచులోనే పనులు చక్కబెట్టేందుకు ముందుకు సాగారు. ఇదిలా ఉంటే మంచుకు మామిడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న కాస్త పూత మాడిపోతుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్కానింగ్ సెంటర్లపై పర్యవేక్షణ ఏదీ?

ప్రాణాలు తీస్తున్న స్కానింగ్
తూతూ మంత్రంగా షోకాజు నోటీసులు
చర్యలు శూన్యం


ఎంఆర్ఐ స్కాన్ మిషన్..

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : కాసుల కక్కుర్తిలో రోగులు బలవుతున్నారు. నిబంధనలు తమకు వర్తించవనే కొంత మంది జిల్లా అధికారులు, సిబ్బంది వ్యవహరించడంతో ప్రజల ప్రాణాలతో కొంత మంది వైద్యు లు, స్కాన్ సెంటర్ల నిర్వాహకులు, ల్యాబ్ నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు. సీజనల్ వ్యాధులు వచ్చాయంటే వైద్యులు రాసే వైద్య పరీక్షల చిట్టా అంతా ఇంతా కాదు. వాటిని చేయడానికి భారీగా సొమ్ములను వసూలు చేసేస్తు ంటారు. ఒకే వ్యక్తిని వేర్వేరు ల్యాబ్‌ల్లో ఒకే సమయంలో రక్తన నమూనాలు పరిశీలన చేయిస్తే వేర్వేరుగా ఫలితాలు వచ్చిన దాఖలాలు జిల్లాలో ఉన్నాయంటే ల్యాబ్‌లు ఏవిధ ంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. క్షేత్ర స్థాయిలో తనిఖీ లు చేయడకుండానే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడంతోనే స్కాన్ సెంటర్లు, ల్యాబ్‌లు జిల్లాలో ఎక్కడబడితే అక్కడ పుట్టగొడుగుల్లా వెలుస్తు న్నాయి. స్కానింగ్, రక్తపరీక్షలకు నిత్యం వేలాది మంది అక్కడకు వెళ్తానే ఉంటారు. అప్పటి వరకు ఎంతో బాధతో, వేదనతో మానసిక ఒత్తిళ్ళతో ఉన్న రోగులు తమ రక్తపరీక్షల్లో, స్కానింగ్ రిపోర్టుల్లో తమకు ఏముందోననే ఆత్రుతతో ఎదురు చూస్తూ ఉంటారు. వారిచ్చే రిపోర్టులు చూసి ఒక్కోసారి గుండె ఆగిపోయే పరిస్థితులే కనిపిస్తున్నాయి. కాస్తంత ధైర్యం చేసుకుని వేరే ల్యాబ్‌లకు వెళ్ళి పరీక్షలు చేయించుకుంటే వేరే రిపోర్టులు చూసి గుండె కాస్త కుదుటపడుతుందంటే ఎలాంటి రిపోర్టులు ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ల్యాబ్ సెంటర్ల నిబంధనల ప్రకారం ఒక ల్యాబ్ ఏర్పాటు చేయాలంటే ఖచ్చితంగా ఎంబీబీఎస్ వైద్యుని పట్టా ఉండాలి. టెక్నీషియన్లుగా పనిచేయడానికి డీఎంఎల్‌టీ, ఎంఎల్‌టీ సర్టిఫికెట్లు ఉండాలి. ఈ అర్హత కల్గిన వారు ల్యాబ్‌ల్లో పరీక్షలను నిర్వహించాలి. కానీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు అనుమ తిచ్చిన బేసిక్ ల్యాబ్‌లు 100 ఉండగా, ఐ అండ్ ల్యాబ్‌లు మరో పది ఉన్నాయి. స్కానింగ్ సెంటర్లు (ఎంఆర్ఐ, సిటీస్కాన్, అల్ట్రాసౌండ్ స్కాన్)లు కలిపి వంద సెంటర్లు వరకు అనుమతులు ఇచ్చారు. 262 ప్రైవేటు ఆసుపత్రులు అనుమతులు తీసుకున్నారు.

ఒక రోగికి స్కానింగ్ చేయాలంటే..

ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్లు నిబంధనల ప్రకారం ఒక రోగి స్కానింగ్ చేయాలంటే ముందుగా వైద్యులు రాసిన రిక్విజేషన్ పరిశీలించాల్సి ఉంది. ఆ రిక్విజేషన్ వెనుకే నిబంధనలు ఉంటాయి. అవిఅన్నీ రోగికి అర్థమయ్యేలా తెలియజేసి వివరాలు అడిగిన తరువాతే స్కానింగ్‌కు పంపాల్సి ఉంది. ముఖ్యంగా ఏమైనా ఆపరేషన్లు జరిగినప్పుడు కృత్రిమ వస్తువులు, మిషన్లు శరీరంలో అమర్చితే ఖచ్చితంగా అలాంటి వారికి ఎంఆర్ఐ స్కాన్‌ను జీవితంలో తీయకూ డదు. వాటిని తొలగించిన తర్వాతే తీస్తారు. సాధారణంగా ఎముకలకు సంబంధించి ఆపరేషన్ జరిగినప్పుడు ఖచ్చితంగా వారికి రాడ్లను అమర్చుతారు. అవి ఉన్నంత కాలం ఎంఆర్ఐ స్కానింగ్ సాధ్యపడదు. మరికొంత మందికి కృత్రిమ వైద్య పరికరాలను శరీరంలో అమర్చుతారు. పేస్‌మేకర్ ఇతర పరికరాలను వివిధ అవయవాలకు అవసరాన్ని బట్టి అమర్చుతారు. అలాంటి వారికి కూడా ఎట్టి పరిస్థితుల్లో ఎంఆర్ఐ స్కాన్ తీయకూడదు. దంత వైద్యులు కూడా కృత్రిమ దంతాలను అమర్చేటప్పుడు కొన్ని డెంటల్ ఇంప్లాంట్స్ అమర్చుతూ ఉంటారు. ఇలాంటి వారికి కూడా ఎంఆర్ఐ స్కాన్ తీయడానికి సాధ్యపడదు. సాధారణంగా స్కాన్ సెంటర్లలో స్కాన్ తీసే ముందు రోగిని కాని, రోగి బంధువులను కాని వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని స్కానింగ్‌లకు అనుమతించాల్సి ఉంది. వారి వద్ద ఎలాంటి ఇనుప వస్తువులు కాని, పిన్నీసులుకాని, చంపిన్నులు కాని, చిల్లర కాయిన్స్ కాని ఏమి లేకుండానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముందస్తుగానే మెటల్ డిటెక్టర్లతో తనిఖీ చేయాల్సి ఉంది. కానీ రోగులు స్కానింగ్‌ల కోసం స్కానింగ్ సెంటర్లకు వందలాది మంది రావడంతో ఇవన్నీ తనిఖీలు చేసే సమయం లేకపోవడంతో వచ్చిన పేషెంట్‌ను వచ్చినట్లుగా స్కానింగ్ మిషన్‌లోకి పంపిచేస్తున్నట్లు తెలుస్తుంది.

డయోగ్నోస్టిక్ నిర్వాహకుల నిర్లక్ష్యం..

ఏలూరులోని సుస్మిత డయోగ్నోస్టిక్ సెంటర్‌లో రామ తులసి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఆమెకు ఫేస్ మేకర్ ఉందని రిక్విజేషన్ ఇచ్చే వైద్యునికి చెప్పారు. అదే విధంగా స్కానింగ్ సెంటర్‌లో కూడా తెలియజేశారు. అయినప్పటికి వారు ఎలాంటి మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు చేయకుండా ఆమెను మిషన్లో పంపిన వెంటనే తల్లడిల్లి పోయి ప్రాణాలు కోల్పోయింది. స్కానింగ్ మిషన్‌లో ఉన్న పేషెంటు ఊరిపి ఆడడం లేదని ఇబ్బందులు పడుతుందని ఆమె భర్త కోటేశ్వరరావు అక్కడ ఉన్న వారికి చెప్పినప్పటికీ నిర్లక్ష్యంగా ఏం ఫర్వాలేదంటూ పట్టించుకోకపోవడంతో ఆమె ప్రాణాలు గాలిలోకి కలిసిపోయాయి. ఆ క్షణంలో ఆ మిషను ఆపేసి బయటకు తీసి ఉంటే ఇంత ఘోరం జరిగేదికాదని తెలుస్తోంది.

మైనింగ్ వివాదం

ప్రభుత్వ అనుమతులు లేకుండానే తవ్వకాలు
లీజు ఒకరిది.. తవ్వుకొనేది మరొకరు

దెందులూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మట్టి తవ్వకాలు పెద్ద వివాదంగా మారింది. దెందులూరు మండలం చల్లచింతలపూడి గ్రామ ంలో దాసరి బాబురావుకు చెందిన 9 ఎకరాల 57 సెంట్ల భూమి పై గ్రావెల్ మట్టి క్వారీ వివాదం జరుగుతున్నది. 2005వ సంవత్సరంలో తాను కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 12/2, 14/4లో ఉన్న 9 ఎకరాల 57 సెంట్ల భూమిని 2024 ఆగస్టు నెలలో అదే గ్రామానికి చెందిన నాగనబోయిన సత్యనారా యణకు ఎకరానికి రూ.13 లక్షలు చొప్పున లీజుకు తీసుకున్నాడని, కాని ప్రభుత్వం నుంచి గాని మైనింగ్ శాఖ నుంచి గాని అనుమతులు తీసుకోకుండానే మట్టి ని తరలించారని భూ యజమాని దాసరి బాబు రావు ఆరోపించారు. దీంతో పాటు తాను మైని ంగ్ అనుమతి తీసుకుని మట్టిని తరలించు కోవాలని, కేవలం 7 అడుగులు మాత్రమే క్వారీ లోతు తవ్వాలని కోరినట్టు తెలిపారు. మట్టి తవ్వకాలు వద్ద ఉన్న పుసులూరి బోస్‌కు ఈ విషయం చెప్పినా మాట వినడం లేదని, జన వరి 18వ తేదీన మరోమారు బోస్‌ను ప్రశ్నించ డం జరిగిందని తెలిపారు. దీంతో వివాదం చెలరేగిందన్నారు. దెందులూరు పోలీసులు ఇరువర్గాలను మాట్లాడు కోమని చెప్పారన్నారు, ఫిబ్రవరి 3వ తేదీన వెళ్లి చూడగానే చాలా లోతుగా తవ్వు తున్నారని, లారీలను అడ్డుకోవడంతో బోస్ తన పై దాడి చేశాడని దెందు లూరు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని ఆరో పిస్తూ క్వారీ వద్ద దాసరి బాబురావు నిరసన తెలిపాడు.

లీజు దారుడిని వివరణ కోరగా

తాను దాసరి బాబురావు అనే రైతు నుంచి సంవత్సరానికి రూ.12 లక్షలు చొప్పుల 9 ఎకరాల 57 సెంట్లు లీజుకు తీసుకుని డబ్బులు చెల్లించానని లీజుదారుడు సత్యనారాయణ తెలి పారు. కాని ఇప్పటి వరకు ఆ పొలంలోకి దిగలేదని మట్టిని తరలించలేదని డబ్బులు చూసుకుని మైనింగ్ శాఖ అనుమతి తీసుకుం దామని డబ్బులు లేకపోవడం వలన అనుమతి ఇంకా తీసుకోలేదని లీజు దారుడు వివరణ ఇచ్చాడు. కాని తనకు లీజుకు ఇచ్చిన దాసరి బాబురావు సొంత మేనల్లుడు పుసులురి బోస్‌తో కలిసి తనకు లీజుకు ఇచ్చిన భూమిలో మట్టిని తరలిస్తున్నారని వారే ఒకరిపై ఒకరు పోలీసు లకు ఫిర్యాదు చేసుకున్నారని పెద్ద వివాదం చేశారని తెలిపారు.

రేపటి నుంచి లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవాలు

10న కల్యాణం, 12న చందనోత్సవం


ఐఎస్ జగన్నాథపురంలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, స్వామి వారు

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సుందరగిరిపై కొలువుదీరిన లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. భీష్మఏకాదశి పర్వదినం మొదలు 13 వరకూ జరుగనున్న కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. చిన వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమై మండలంలోని ఐఎస్ జగన్నాధపురంలో కొలు వైన లక్ష్మీనారసింహుని కల్యాణ మహోత్సవాల నిమిత్తం ఆలయ ప్రాంగణమును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రత్యేక క్యూలైన్లు, చలువపందిళ్ల నిర్మాణాలు విద్యుత్ దీపాలంకరణ పనులు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు స్వామివారిని, కనకవల్లీ, లక్ష్మీ అమ్మవార్లను పెండ్లికుమారుడు, పెండ్లి కుమార్తెలుగా చేస్తారు. సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణ, 9న నిత్య హోమాలు, మూలమంత్ర హవనాలు జరుగనున్నాయి. 10న ఉదయం 11-10 గంటలకు స్వామివారి కల్యాణమహోత్సవం జరుగుతుందన్నారు. 11న నిత్య హోమాలు, గ్రామోత్సవం, 12న పంచామృతాభిషేకాలు, శ్రీచందనోత్సవం, ధ్వజ అవరోహణ, 13న సాయంత్రం జరుగనున్న ద్వాదశప్రదక్షిణలు, శ్రీపుష్ప యాగంతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.

రహదారికి మోక్షం



మద్వానిగూడెం - మట్టగుంట రహదారి కష్టాలు తీరాయి. గత వైసీపీ పాలనలో రోడ్డుపై పెద్ద గోతులు పడినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.70 లక్షలతో ఈ రహదారి నిర్మాణ పనులు చేపట్టింది. ఏళ్ల తరబడి అధ్వానంగా ఉన్న రహదారి మెరుగుపరచడంతో వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- కలిదిండి



పిల్లలు పుట్టరన్న మనస్తాపంతో..

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య


సింధూర (ఫైల్)

ముదినేపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : తనకు పిల్లలు పుట్టరన్న మనస్తాపం తో ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం ముదినే పల్లి మండలం విశ్వనాద్రి పాలెం గ్రామానికి చెందిన పి.దయాసాగర్‌కు నూజివీడుకు చెందిన సింధూర (20)కు ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. భార్య భర్తలు అన్యోన్యంగానే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 3న గుడివాడలోని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళి గర్భసంచి పరీక్ష లు నిర్వహించుకున్నారు. ఆ సమయంలో సింధూరకు గర్భసంచిలో నీటి బుడగలు ఉన్న కారణం గా సంతానం కలిగే అవకా శం లేదని వైద్యుడు తెలిపారు. అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్న ఆమె గురు వారం మధ్యాహ్నం విశ్వనాద్రిపాలెంలోని తమ ఇంట్లో ఎవరూ లేనిసమయంలో చీరతో మెడకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కేసు నమోదు చేసి ఏఎస్ఐ పద్మజ దర్యాప్తు చేస్తున్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి శాంతి కల్యాణం

ముదినేపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : సింగరాయపాలెం - చేవూరిపాలెం సెంటర్ లోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి గురువారం శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.గంగాశ్రీదేవి ఆధ్వర్యంలో అర్చకుడు తోడేటి వీరభద్రశర్మ నిర్వహిం చిన ఈ కల్యాణాన్ని పలువురు దంపతులు నిర్వహించారు. అనంతరం స్వామికి అభిషేకాలు, పూజలు జరిపారు.


పెదలంక కాల్వలో ఎక్స్‌క వేటర్‌తో పూడిక తొలగింపు

ముమ్మరంగా కాల్వల్లో పూడికతీత పనులు

కలిదిండి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మం డలంలో కాల్వల పూడికతీత పనులు ముమ్మ రంగా సాగుతున్నాయి. గుర్రపు డెక్క, రబ్బరు తూడు, చెత్తచెదారంతో పూడుకుపోయాయి. నీటి పారుదలకు అడ్డంకిగా మారాయి. ఎమ్మె ల్యే కామినేని శ్రీనివాస్, ఇరిగేషన్, డ్రెయినేజీ శాఖ అధికారులు కొత్తగా ఎన్నికైన డీసీ చైర్మన్లు ముద్దం భోగేశ్వరరావు, పేటేటి సత్య నారాయణ తదితరులు కాల్వల్లో పూడికతీత పనులకు చర్యలు తీసుకున్నారు. వారం రోజులుగా పంట కాల్వల్లో పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి. గుర్వాయి పాలెం నుంచి పెదలంక వరకు 15 కిలోమీటర్ల మేర కాల్వల్లో తూడుతో పాటు ఇరువైపులా ఆక్రమణలు ఎక్స్‌కవేటర్ ద్వారా తొలగిస్తు న్నారు. లంక గ్రామాలకు తాగునీటి వంతు వెళ్లడానికి ఎటువంటి ఆటంకం లేకుండా కాల్వ ల్లో పూడిక తొలగిస్తున్నారు.

పంట కాల్వల్లో చెత్త తొలగింపు

కైకలూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): కాల్వ లకు నీరు విడుదల చేస్తున్నందున కైకలూరు లోని పంట కాల్వల్లో యుద్ధప్రాతిపాదికన చెత్త తొలగింపు పనులను ఎక్స్‌కవేటర్లతో నిర్వహిస్తు న్నారు. గురువారం వరహాపట్నం నుంచి రామ వరం వెళ్లే పంట కాల్వలో చెత్త తొలగింపు పనులను డీసీ చైర్మన్ పొత్తూరి వాసురాజు పరిశీలించారు. రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు కాలువల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.


రామవరం వెళ్లే పంట కాల్వలో ఎక్స్‌కవేటర్లతో చెత్త తొలగిస్తున్న దృశ్యం


చినకామనపూడిలో నిర్వహిస్తున్న పైలట్ ప్రాజెక్టు రీ సర్వే

పైలట్ ప్రాజెక్టు రీ సర్వే

ముదినేపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): భూముల రీ సర్వేకు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన చినకామనపూడి గ్రామ పరిధిలో సర్వే ముమ్మరంగా జరుగుతోంది. సుమారు 600 ఎకరాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, నాలుగు రోజులుగా 108 ఎకరాల్లో సర్వే పూర్తయింది. తహసీల్దార్ సుభానీ ఆధ్వ ర్యంలో సర్వే డీటీ శ్రీనివాస ప్రసాద్, మం డల సర్వేయర్ రాజశేఖర్ రెడ్డి, గ్రామ సర్వే యర్, వీఆర్వో సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేకు ముందుకు రాని రైతుల ఉమ్మడి చెరువులు జాయింట్ ఎల్‌పీఎంలతోనే కొన సాగుతాయని అధికారులు తెలిపారు.

సామూహికంగా ఎలుకలు నివారించాలి

కలిదిండి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మినుము పైరులో ఎలుకల నివారణకు రైతులు సామూహిక చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి విద్యా సాగర్ సూచించారు. ప్రస్తుతం మినుము పైరులో ఎలుకల బెడద ఉందన్నారు. ఎలు కలను రైతులంతా సామూహికంగా నిర్మూ ్తే మినుము పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రసాయనిక మందులు తక్కువ మోతాదులో వాడాలన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

కలిదిండి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలో లంక గ్రామాల నుంచి నరసా పురానికి ఆర్టీసీ బస్సులను నడపాలని ప్రజ లు కోరుతున్నారు. లంక గ్రామాల నుంచి నిత్యం విద్యార్థులు నరసాపురం కళాశా లలకు నిత్యం రాకపోకలు సాగిస్తారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో గరిశపూడి అండర్ టన్నెల్ వరకు 10 కిలోమీటర్లు సైకిళ్లపై వెళ్లి అక్కడి నుంచి నరసాపురం బస్సులను ఎక్కుతున్నారు. లంక గ్రామా లకు 10 కిలోమీటర్ల దూరంలో కత్తిపూడి - ఒంగోలు జాతీయ రహదారిపై నరసాపురం నుంచి బంటుమిల్లి, మచిలీపట్నం బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. గరిశపూడి అండర్ టన్నెల్ నుంచి పెదలంక వరకు 9 కిలోమీటర్ల మేర నూతన రహదారి నిర్మిం చారు. ఉన్నతాధికారులు స్పందించి బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ఆస్పత్రికి వెళ్లే వృద్ధులు, మహిళలు కోరుతున్నారు.

పక్కదారి పడుతున్న చెత్త తరలింపు రిక్షాలు


నిరుపయోగంగా మారిన రిక్షా

నూజివీడు టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి):చెత్త తరలింపుకు గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు బ్యాటరీ వాహనాల స్థానంలో ఏర్పాటు చేసిన రిక్షాలు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు రవాణా చేసేందుకు రిక్షాలను కొనుగోలు చేశారు. అయితే ఆ రిక్షాలు మరమ్మతులకు గురి అవ్వడంతో వాటి ఆలనాపాలనా చూసేవారు కరువు అవ్వడంతో ఆ వాహ నాలు చివరికి తుక్కు కింద విక్రయించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుంకొల్లు గ్రామానికి చెందిన చెత్త రవాణా వాహనం, నూజివీడు పట్టణంలోని కొండయ్య సత్రంలో ఆంధ్రజ్యోతికి కనిపించింది. దీనిపై దేవదాయశాఖ ఈవోను వివరణ కోరగా ఎంతోకాలంగా ఆ వాహనం అక్కడే ఉందని, ఎవరు తీసుకువచ్చి పెట్టారో తెలియదన్నారు.

చెక్కపల్లి పాఠశాలను తనిఖీ చేసిన డీవైఈవో


విద్యార్థితో మాట్లాడుతున్న డీవైఈవో

ముసునూరు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షలు భవిష్యత్‌కు తొలి మెట్టు అని, విద్యార్థులు శ్రద్ధగా చదుకుని మంచి గ్రేడ్ మార్కులను సాధించాలని నూజివీడు డీవైఈవో ఎం.సేవ్యా అన్నారు. గురువారం చెక్కపల్లి జడ్పీ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న బోధనపై ఆరా తీశారు. పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి సూచ నలు ఇచ్చారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా చదువుకుని నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డు లను పరిశీలించారు. హెచ్‌ఎం అబ్బాస్, స్టాఫ్ సెక్రటరీ పద్మ, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాంబాబు, పద్మలతలు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 13 అర్జీల స్వీకరణ

నూజివీడు టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): నూజివీడు నియోజకవర్గ పరిధిలో కల్లుగీత కార్మికులకు రిజర్వు చేసిన నాలుగు మద్యం దుకాణాలకు మొత్తం 13 అర్జీలు దాఖలైనట్లు నూజివీడు ఎక్సైజ్ సీఐ ఏ.మస్తానయ్య తెలిపారు. నియోజకవర్గపరిధిలోని నూజివీడు పట్టణం లోని దుకాణానికి ఆరు అర్జీలు, ముసునూరు లోని దుకాణానికి రెండు, చాట్రాయి మండ లంలోని దుకాణానికి ఒకటి, ఆగిరిపల్లి మండ లంలోని దుకాణానికి నాలుగు అర్జీలు మొత్తం 13 అర్జీలు దాఖలైనట్లు తెలిపారు.

ఉచిత కళ్లజోళ్ల పంపిణీ

నూజివీడు టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : నూజివీడు తిరువీధి లక్ష్మి రామారావు చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నెలరోజులుగా నూజివీడు పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన కంటి వైద్యశిబిరాలలో గుర్తించిన వారికి కళ్ళజోళ్ళను ఉచితంగా అందించినట్లు ట్రస్ట్ చైర్మన్ తిరువీధి కృష్ణ తెలిపారు. నూజివీడు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేంద్రసింగ్ లబ్దిదారులకు కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు.ఏరియా ఆసుపత్రి వైద్యులు తనూజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి : ఎంపీడీవో

నూజివీడు టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఉపాధిహామీ పనులు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో రాఘ వేంద్రనాథ్ సూచించారు. గురువారం నూజి వీడు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఎఫ్ఏలతో ఆయన సమావేశ మయ్యారు. అవసరమైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులను అందించేలా చూడాలని మస్తర్లు విధిగా నిబంధనలు అనుసరించి వేయాలని, ఎక్కడైనా అవినీతి జరిగినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కుక్కల తండా పాఠశాల తనిఖీ

నూజివీడు టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) :నూజివీడు మండలం కుక్కల తండా ఎంపీపీ పాఠశాలలో మండలవిద్యాశాఖ అధికారి -2 ఎస్.జమలయ్య గురువారం పరిశీలించారు. పలు అంశాలను ఆయన పరిశీలించి, ఉపాధ్యా యులకు సూచనలు చేశారు. పాఠశాల రికా ర్డులను, మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.ఉపాధ్యాయులు విద్యా ర్థులకు ఉత్తమ విద్యను అందించాలని అన్నారు.

దేవరగుంటలో పోటాపోటీ మట్టి తవ్వకాలు


మట్టిని తవ్వుతున్న యంత్రాలు

నూజివీడు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నూజి వీడు మండలం దేవర గుంటలో పోటాపోటీగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. గత ప్రభు త్వంలో రూ.600 పెడితే కాని దొరకని మట్టి పోటీ నెలకొనడంతో ట్రక్ మట్టిని రూ.150 నుంచి రూ.200 లకే పోయడంతో గ్రామస్థులు తమ స్థలాల మెరకకు మట్టి తోలకాలను వేగవంతం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి తమకు అనుమతులు ఇచ్చారంటూ గ్రామంలోని పెద్ద చెరువునుంచి జోరుగా మట్టి తోలకాలు చేపడు తున్నారు. పర్యవేక్షించాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు మాత్రం కనీసం స్పందిం చక పోవడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా తమకు చౌకగా మట్టి సరఫరా అవుతోందని అంటున్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : ఎంపీడీవో


సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

చాట్రాయి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): సచివా లయ ఉద్యోగులు విధులను నిర్లక్ష్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో విజయలక్ష్మి హెచ్చరించారు. గురువారం మండ లంలోని చిన్నంపేట, కోటపాడు, చీపురుగూడెం సచివాలయాలను ఆమె ఈవోపీఆర్డీ శివ నాగ రాజుతో కలిసి తనిఖీ చేశారు. హౌస్ హోల్డ్, నాన్ ఏపీ రెసిడెంట్, మిస్సింగ్ సిటిజన్ సర్వేలు, పీఎస్‌ఎస్ కేవైసీ అప్‌డేట్, పీఆర్-1 యాప్ మొదలైన అంశాలపై ఉద్యోగులతో సమీక్ష జరి పారు. నిర్ణీత వ్యవధిలో సర్వేలు పూర్తి చేయా లని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి పార్థ సారథి ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ భద్రతను పరిశీలించిన డీఎస్పీ


భద్రతను పరిశీలిస్తున్న డీఎస్పీ చంద్రశేఖర్

నూజివీడు, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): నూజివీడు ట్రిపుల్ ఐటీలోని క్యాంపస్‌లో భద్రతా ప్రమాణాలను నూజివీడు డీఎస్పీ ప్రసాద్, ఏ.ఆర్ డీఎస్పీ బి.చంద్రశేఖర్‌లు గురువారం పరిశీలించారు. బాలుర, బాలికల వసతిగృహాలు, మెస్‌ల వద్ద, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశద్వారాలు సెక్యూరిటీ చెక్ పోస్టులను పరిశీలించారు. నూజివీడు పట్టణ ఎస్సై జ్యోతిబసు, ట్రిపుల్‌ఐటీ ఏవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతుల్లో ఆందోళన

చాట్రాయి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మండ లంలో గురువారం దట్టంగా మంచు కుర వడంతో ప్రజలు వాహనచోదకులు ఇబ్బందులు పడగా, మామిడి రైతులు ఆందోళనకు గుర య్యారు. తెల్లవారు జాము నుంచి మంచు మొదలై ఉదయం 9 గంటల వరకు తగ్గలేదు. ఉదయం పనులకు వెళ్ళే కూలీలు, వాహనచోద కులు, వాకర్స్ ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాది మామిడిపూత ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఆనందంగా ఉన్నారు. ఈ మంచు వల్ల మామిడి పూత మాడిపోయి తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగుల బదిలీల పట్ల హర్షం

చాట్రాయి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): తిరు మల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ)లో పనిచే స్తున్న అన్య మతస్తులను తొలగించేందుక చేపట్టిన చర్యలపై విశ్వహిందూ పరిషత్ నాయ కులు శీర్గం వేణుగోపాలరెడ్డి, రేగళ్ళ చెన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. టీటీడీ ఇచ్చే జీతం తీసు కుంటూ స్వామి సన్నిధిలో ఉంటూ అన్యమతా లను ఆచరించే ఉద్యోగులను కొనసాగించడం వలన హిందువుల మనోభావాలు దెబ్బతింటు న్నాయని టీటీడీ బోర్డు సముచిత నిర్ణయం తీసుకున్నదని వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.